వాషింగ్టన్ తెలుగు సమితి

Washington Telugu Samithi

# తెలుగు వాణి

## శ్రీ శోభకృత నామ సంవత్సర

## ఉగాది

## సంచిక-2023



MSRcommunities
Your Dreams come true here



YOUR DREAMS
BECOME A REALITY

MSR is an international builder with 10 years in the business of building luxury homes around the globe. We have built thousands of homes in the United States and abroad with an emphasis on using only the best materials and providing high end finishes, that match our clients expectations.

Our Areas of Excellence

Town Homes
Single Family Homes
Mixed Use Communities

18323 Bothell Everett Highway,
Suite 310 Bothell, WA 98012
www.msrcommunities.com

Scan to visit



# ప్రార్థన



## వినాయక ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేక దం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే

## భావం

శ్వేతవసధారి, సర్వవ్యాప్తి చంద్రకాంతితో
శోభిల్లువాడు, నాలుగు భుజములు గలవాడు
ప్రశాంత వదనంతో రంజిల్లువాడు అగు గణపతిదేవుని
సర్వవిఘ్నములను  తొలగుటకై  ధ్యానించుచున్నాను

# MEGAROYAL SPONSOR

ROYAL BIRYANI HOUSE
Authentic Indian Cuisine

BIRYANI HOUSE
Authentic Indian Cuisine



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

MEGAROYAL SPONSOR

AG FinTax

## Financial, Taxation and Accounting services under one roof

for the dynamic business owners
destined to make it big in the industries they operate



**Services offered -**

- Monthly Accounting
- Tax Planning
- Tax Filing & Compliance
- Virtual CFO Services

**Our CEO's Statement -**

"Delete the function of accounting and taxation from your management checklist and focus on your core business operations while we handle them for you! We Promiseyour journey from Blitz to Ease"

**Our Taxation Services**

- Tax Filing
- 1 on 1 planning
- Retirement Planning
- IRS Notices & Audit defense
- Wealth Management

2022 OFFICIAL MEMBER Forbes Finance Council

THE CEO PUBLICATION RECOGNIZES Anil Grandhi CEO & Founder of AG FinTax AS TOP 20 DYNAMIC CEOs 2022 IN THE UNITED STATES

Contact us at
Ph: (425) 395-4318 E-Mail: support@agfintax.com Website: www.agfintax.com

# అధ్యక్షుని పలుకులు

## తెలుగు బంధువులందరికీ సాదర నమస్కారం

2023 సంవత్సరానికి వాషింగ్టన్ తెలుగు సమితికి అధ్యక్షుడిగా, సంస్థకు సేవ చేసే గౌరవం నాకు ఇచ్చినందుకు మా కార్యవర్గానికి, ఈసికి, కమ్యూనిటీ నాయకులకి, వాలంటీర్లకి, స్పాన్సర్లకి మరియు వాట్స్ కు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

ఎన్నో ఎళ్లుగా గత అధ్యక్షుల నాయకత్వంలో వాట్స్ సంఘం అమెరికాలోని ఉత్తమ తెలుగు సంఘాలలో ఒకటిగా మారి వాషింగ్టన్ లోని తెలుగు ప్రజల కోసం సాంస్కృతిక సింపోజియం గా పనిచేసింది. ఇంత పేరున్న సంస్థకు నాయకత్వం వహించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను. జీవితంలో ఎంతో విలవైన అంశంగా భావించి అధ్యక్ష బాధ్యత్ను స్వీకరిస్తున్నాను.

కరోనా మహమ్మారి వల్ల ప్రపంచం స్థభించిపోయినప్పుడు అమెరికాలోనే కాకుండా ఇండియాలో ఉన్న తెలుగు వారికి కూడా అంతర్జాల వారధిని వాడుకుని మానసికంగా సంఘీభావం తెలపడం జరిగింది. అటువంటి వర్చువల్ ఈవెంట్లతో మన కమ్యూనిటీ స్ఫూర్తిని మరింత ఉన్నతంగా కొనసాగించడం మొదటి ప్రాధాన్యతగా భావిస్తున్నాను.
మునుపటి సంవత్సరం మాదిరిగానే, మా ఈవెంట్ లను ఆన్ లైన్ లో చూడటానికి మరియు పాల్గొనడానికి కూడా మేము అవకాశాలను సృష్టిస్తాము.

ఒక జట్టుగా మరియు వ్యక్తిగతంగా వాషింగ్టన్ తెలుగు ప్రజల అభ్యున్నతి, శ్రేయస్సు కోసం ఎన్నో వినూత్నమైన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మాకు అనేక ప్రణాళికలు మరియు లక్ష్యాలు ఉన్నాయి.
నేటి బాలలే రేపటి పౌరులన్న నిజాన్ని గౌరవిస్తూ యునైటెడ్ స్టేట్స్ లో పుట్టి, ఇక్కడ పెరిగిన మన యువతను ఈ ప్రయత్నాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

నా అభిప్రాయం ప్రకారం, భవిష్యత్ తరాలు మన సంస్కృతి మరియు సంప్రదాయాలను పాటించటంలో విలువను చూడకపోతే మాలాంటి సంస్థలు అసంపూర్ణంగా ఉంటాయి. నన్ను లేదా నా టీమ్ ని సంప్రదించడం ద్వారా ఈ అంశంపై మీకు ఉండే ఏదైనా ఇన్ పుట్ లేదా ఐడియాలను నేను ప్రశంసిస్తాను.

సభ్యత్వాలు, స్పాన్సర్ షిప్ లు, విరాళాలు, స్వచ్ఛంద సేవ మరియు పాల్గొనడం ద్వారా మీ నిరంతర మద్దతును 2023 యొక్క ఎన్నికైన బోర్డు కృతజ్ఞతతో గుర్తిస్తుంది. టీమ్ 2023 కు సాదర స్వాగతం మరియు రాబోయే విజయవంతమైన సంవత్సరానికి శుభాకాంక్షలు!

ఇప్పటికే సభ్యులుగా మారిన మీకు, నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వెబ్ సైట్ మీకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తున్నాను. మీరు ఇంకా మన సంస్థలో సభ్యులు కాకపోతే, మీరు వెంటనే సభ్యత్వం తీసుకుంటారని ఆశిస్తున్నాను.

భావి తరాలకు తెలుగు సంస్కృతిని పరిరక్షించి, సుసంపన్నం చేయడానికి మనందరం కలిసి ఈ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నప్పుడు, అవసరమైన మన తోటి పౌరులకు సహాయం అందించి, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి కీర్తిని పెంచగలమని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.

ఈ ప్రయాణం లో నేను, మా కార్యవర్గ సభ్యులందరమూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం.

**2023 అధ్యక్షునిగా మా లక్ష్యాలు:**

- సాధ్యమైనంత వరకు ఖర్చును తగ్గించడం
- వాట్స్ సభ్యులకు సులభమైన డిజిటల్ చెక్ ఇన్
- ఎక్కువ మంది స్పాన్సర్లు మరియు దాతలను వాట్స్ కుటుంబం లో చేర్చడం.
- యువతను వాట్స్ సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేలా చేసి మన సంస్కృతి మరియు సంప్రదాయాలను పాటించేలా ప్రోత్సహించటం

ఇదే స్ఫూర్తితో, మీ అందరి సహకారంతో వాట్స్ ను ముందుకు తీసుకువెళ్లగలనని నమ్ముతూ సెలవు తీసుకుంటున్నాను.
జై తెలుగు
జై జై తెలుగు
తెలుగు లోనే మాట్లాడుకుందాం.. మనతెలుగునుకాపాడుకుందాం



మీ,
జయపాల్ రెడ్డి దొడ్డ



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

# ఉపాధ్యక్షుని పలుకులు

నమస్కారం,
"మా తెలుగు తల్లికి మల్లెపూ దండ...." అని మన తెలుగు తల్లిని స్మరించుకుంటూ, "ఏ దేశమేగినా ఎందు కాలెడినా ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా,పొగడరా నీ తల్లి భూమి భారతిని,నిలపరా నీ జాతి నిండు గౌరవము" అంటూ మన భారతావని సంస్కృతి మరియు సాంప్రదయాలను ఇనుమడింపచేస్తూ నేను మీ సునీత కొతపల్లి మన వాషింగ్టన్ తెలుగు సమితి ఉపద్యక్షురాలిగా ఈ సంవత్సరం మీ సేవకు మీముందు నిలిచాను.

ముందుగ మీ అందరికి శోభక్రుతు నామ సంవత్సర ఉగాది శుభాకంక్షలు. శోభక్రుతు అనగ అందమైన అని అర్థం. ఈ సంవత్సరం అంతా మీ అందరికి అందముగ మరియు సంతోషంగా సాగాలని ఆశిస్తున్నాను. ఈ తెలుగు సంవత్సరాది నాడు మీకెల్లరకు ఆ సర్వేశ్వరుడు సకల ఆశీస్సులు అందివ్వాలని మా వాషింగ్టన్ తెలుగు సమితి కార్యవర్గం తరపున కోరుకుంటున్నాను
ఈ సందర్భముగా వాట్స్ ఉపద్యక్షురాలిగా మీకు సేవ చేసుకొనే అవకాశాన్ని నాకు అందించినందుకు మీ అందరికి నా ధన్యవాదాలు. మా కార్యవర్గం తరపున మేము ఈ కొత్త సంవత్సరం అనుకొన్న (కొంటున్న) కొన్ని విషయాలు మీ ముందుకు తీసుకు వద్దామని భావిస్తున్నను.

గడచిన రెండు సంవత్సరములలో మేము గుర్తిస్తున్న అతి పెద్ద విషయం - మన తెలుగు వారి సంఖ్య గణనీయముగా వృద్ధిచెందడం. ఇది ఎంతో ఆనదించదగిన విషయము. అందుకు తగిన రీతిలో మన సంస్థను తీర్చిదిద్దడమె మా ప్రధాన లక్ష్యం. ఇందుకు ఉదాహరణగా ఈ సంవత్సరం వాట్స్ సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమము వీక్షించటానికి సుమారు 2000 మంది సభ్యులు హాజరయ్యారు. ప్రేక్షకులు మరియు అభిమానులు కలిసి ఈ కార్యక్రమాన్ని అనూహ్యమయిన విజయ తీరాలకు చేర్చారు. ఇంత మన్దికి సరిపడ ఏర్పాట్లు చేయటానికి మరియు ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా విజయవంతం చేయడంలో సహకరించిన మా శ్రేయోభిలాషులందరికీ, మద్దతుదారులకు మరియు మా కమ్యూనిటీకి, ముఖ్యంగా (మెగా రాయల్స్, రాయల్స్, డైమండ్స్, గోల్డ్ & సిల్వర్) స్పాన్సర్లందరికీ మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము మీ నిరంతర సహాయాన్ని అభ్యర్థిస్తున్నాము.

మేము వాషింగ్టన్ తెలుగు సమితి (WATS)లో సమాజానికి మా సేవను అందించడానికి స్పాన్సర్షిప్పై ఎక్కువగా ఆధారపడతాము. WATS విజయానికి ప్రధాన భాగాలలో ఒకటైన స్పాన్సర్షిప్ లేకుండా సాంస్కృతిక/విద్యా కార్యక్రమాలు మరియు సమాజ సేవను నిర్వహించడం అసాధ్యం. అందువల్ల, స్థానిక వ్యాపారాలు మరియు వ్యవస్థాపకులు ముందుకు రావాలని మరియు WATSని ఉదారంగా స్పాన్సర్ చేయాలని మేము కోరుతున్నాము.

మన తెలుగు సమితి ఇలా మన పండుగలతో సహ మరిన్ని కార్యక్రమాలు మీ ముందుకు తీసుకొని వస్తూ ఉంది. మన ఇంటి చిన్నారులకు మాతృ భాషా ఔచిత్యం తెలిపే "తెలుగు బడి". మన యువ బాలబాలికలకు సేవా నిరతిని పెంపొందించే "యువ స్వయంసేవ కర్యక్రమము".వివిధ సమాచార మరియు విద్యా కర్యక్రమాలు...ఇలా ఏన్నో! వీటన్నిటి వెనుక నిర్విరామముగా కృషి సల్పుతున్న స్వచ్ఛంద సేవక (వాలంతీర్లకు) దేవుళ్ళకు మీ మరియు మా సమితి కార్యవర్గము తరపున నా హృదయపూర్వక కృతజ్ఞతా నమస్సుమాంజలులు!



మీ,
సునీత కొత్తపల్లి



# జనరల్ సెక్రటరీ పలుకులు

ప్రియమైన మిత్రులారా, శ్రేయోభిలాషులారా, మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు
శ్రీ శోభకృత్ నామసంవత్సర శుభాకాంక్షలు.
రెండు దశాబ్దాల క్రితం మన తెలుగు సంస్కృతిని పెంపొందించి, మన గొప్ప సంప్రదాయాలను తరువాతి తరానికి అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వాట్స్ సంస్థ కు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది. వాషింగ్టన్ లో నివసిస్తున్న తెలుగువారందరికీ సేవ చేయడం, మిమ్మల్ని నా కుటుంబంగా భావించడం గౌరవంగా, వినయంగా భావిస్తున్నాను. నిబద్ధత కలిగిన మన కమిటీ సభ్యుల సూచనలతో, మీ అందరి సహాయ సహకారములతో ఘనమైన తెలుగుభాషా సంస్కృతులను - మనం చేపట్టబోయే సాంస్కృతిక, సామాజిక, సేవా కార్యక్రమముల ద్వారా అందరికీ తెలియచేయటానికి నాశక్తివంచనలేకుండా కృషి చేస్తాననిమాట ఇస్తున్నాను. గత రెండు మూడు సంవత్సరాలుగా గణనీయముగా పెరుగుతున్న తెలుగు కుటుంబాల అభిరుచులకు తగినరీతిగా కార్యక్రమ నిర్వహణను మరింత దిగ్విజయంగా నిర్వహిస్తామనే పూర్తి నమ్మకం నాకు ఉన్నది. ఈ సంవత్సరంలో మేము తలపెడుతున్న అనేక కార్యక్రమాలకు మీ అందరి ప్రోత్సాహం, ఆశీర్వాదాలు ఎల్లవేళలా నాకు అందివ్వాలని కోరుతున్నాను.



మీ,
రాజేష్ గూడవల్లి

# ట్రెజరర్ పలుకులు

దేశం అంటే మట్టి కాదు...దేశం అంటే మనుషులోయ్... అన్నట్టు ఎక్కడో కొన్నివేల కిలోమీటర్ల దూరంలో దేశం కాని దేశంలో అన్నదమ్ముల్లా, అక్కచెల్లెళ్ళలా అందరు కలిసి మెలిసి ఉండడానికి కారణం వాషింగ్టన్ తెలుగు సమితి అందరిని ఒక చోటికి చేరుస్తూ... ఎన్నో అందాలను, మధుర స్మృతులను అందిస్తున్నవాషింగ్టన్ తెలుగు సమితికి, సమితి పెద్దలకి నా ప్రవాస భారతీయులకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ.. గత కొన్ని సంవత్సరాలుగా వాషింగ్టన్ తెలుగు సమితి లో నా బాధ్యత నిర్వహిస్తూ ప్రస్తుతం ట్రెజరర్ ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహిస్తాను అని తెలియజేస్తున్నాను..



మీ,
మధు రెడ్డి

# సాంస్కృతిక కార్యదర్శి పలుకులు

మడిసన్నాక కాసింత కళాపోషణ ఉండాలి అన్నట్లు మరమనుషుల్లా మారిపోతున్న, మార్చివేస్తున్న ఈ యాంత్రిక యుగంలో కళలను ప్రోత్సహించటం నా బాధ్యతగా గుర్తెరిగి సాంస్కృతిక కార్యదర్శిగా బాధ్యతలను చేపట్టాను.మన వాషింగ్టన్ తెలుగు సమితి ఆధ్వర్యంలో భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను, సంక్రాంతి పండుగను సంధానం చేసి దేశభక్తి, పండుగ ప్రాశస్త్యం ఆధారంగా పాటలు, నృత్యాలు, లఘునాటికలు, ఫ్యాషన్ పోకడల ప్రదర్శనలు నిర్వహించాము. ముగ్గుల పోటీలను నిర్వహించి రంగులకు హంగులిచ్చాము. ఇంకా రాబోయే ఉగాది వేడుకలను శోభాయమానంగాను, దీపావళి సంబరాలను అంబరాలను తాకే బాణాసంచా మిరుమిట్లుగొలిపే అందాల తోరణాల లాగాను నిర్వహించి నానాటికీ అభివృద్ధి పథం వైపు అడుగు వేయాలని మా ఆకాంక్ష. ఈ బృహత్కార్యాన్ని నిర్వహించడానికి అందరినీ కలుపుకుంటూ, సమిష్టిగా ముందుకు సాగి నా ఈ సాంస్కృతిక కార్యదర్శి బాధ్యతను నిర్వహిస్తానని మనవి చేస్తూ మీకు నా కళాభినందనలు.



మీ,
ప్రకాష్ కొండూరు



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

# సాహిత్య కార్యదర్శి పలుకులు

నా తోటి ప్రవాసతెలుగు వారందరికీ నమస్కారం. మీ అందరి సేవకు నాకు అవకాశమిచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు. నేటి బాలలే రేపటి పౌరులన్న నిజాన్ని గౌరవిస్తూ యువతరానికి పెద్దపీట వేస్తూ వారి వికాసానికి, విజ్ఞానానికి మెరుగులు దిద్దే దిశగా అడుగులు వేయబోతున్నాం. వ్యక్తిత్వ వికాసమే సమాజాభివృద్ధికి పరమావధి. అందుకే పిల్లల్లో, యువకుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా వాట్స్ తెలుగు బడి కృషి చేస్తుంది అని మాట ఇస్తున్నాను. మన భావితరాలకు ,యువతరానికి వారి మూలాలను కనుగొనడానికి మరియు వారి వారసత్వాన్ని ప్రేమించడం నేర్చుకోవడానికి ప్రోత్సహిస్తూనే ఉందాం. మన సంస్కృతి యొక్క వరాన్ని మన తెలుగు సమాజంతో పంచుకోవడం మాకు గర్వంగా ఉంది. తెలుగు బడిని వున్నతంగా కొనసాగించటానికి కావలిసిన అన్నీ విధులను సక్రమంగా నిర్వర్తించటం నా కర్తవ్యంగా భావిస్తాను. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ నాకు, మా కార్యవర్గానికి వుంటుందని ఆశీస్తూ మరొక్క సారి మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు శ్రీ శోభకృత్ నామసంవత్సర శుభాకాంక్షలు.



మీ,
రామ్ తమ్మినేని

# కమ్యూనికేషన్ డైరెక్టర్ పలుకులు

మన బంగారం ఎంత మంచిదైనా సుత్తిపోట్లు, సాగతీతలు లేనిదే ఆదరణం కాదు, దీపాల వెలుగులు లేనిదే ప్రకాశించవు. అలాగే నలుగురిలో ప్రదర్శించక పోతే పేరు దక్కదు.

అదే విధంగా మన వాషింగ్టన్ తెలుగు సమితి చేపడుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ అందరికీ చేరేలా అంతర్జాలం ద్వారా అందుబాటులో ఉంచటం నా బాధ్యత. వ్యక్తిగత మరియు సమూహాలకు వివరాలను సమయానికి తెలియ చేయటం, పండుగలకు శుభాకాంక్షలు తెలియ చేయటం, వారం వారం కార్యక్రమాల స్థితిగతులు తెలియ పరచటం నా విధిగా భావిస్తున్నాను.

ఈ శోభకృత్ నామ ఉగాది అందరి జీవితాలను శోభింప చేయాలనీ కోరుకుంటున్నాను.



మీ,
మురళి తూముల



# DIAMOND SPONSOR

# BEL-RED BEST SMILES

Bel-Red
BEST SMILES
WHERE SMILES COME ALIVE



WHERE SMILES COME ALIVE

Dr. Priyanka Sharma, DDS

(425) 746-9160

INTEGRATED TREATMENT!
YOU AND YOUR FAMILY CAN TRUST ON IT!

Our goal is to create long lasting relationships with patients by providing them with an outstanding overall experience. We take time to know our patients personally and make them feel like family.

We provide preventive, restorative, cosmetic and emergency dental care including cleanings, radio-graphs, panoramic image, fillings, crowns, bridges, night guards, athletic mouth guards, teeth whitening and veneers.

## HEALTHY SMILE ON YOUR DIAL!

www.belredbestsmiles.com
14655 Bel-Red Rd #104, Bellevue, WA 98007



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

DIAMOND SPONSOR

BUILDING MINDS.
UNLOCKING FUTURES.

Best in Class Education Center™
powered by Adaptively.

1ST THROUGH 8TH GRADE

$22 FOR YOUR FIRST MONTH!

## MATH & ENGLISH TUTORING

WWW.ADAPTIVELYEDUCATION.COM
CALL: 425-368-3008

WEEKLY CLASSES

PASSIONATE TEACHERS

PERSONALIZED LEARNING

IN-PERSON CLASSES OFFERED AT BELLEVUE, BOTHELL, & REDMOND RIDGE

CHARTS & REPORTS TO TRACK YOUR STUDENT'S PROGRESS

SCAN CODE TO ENROLL!

SCAN ME



## ప్రధాన విషయాలు

**తరగతులు బోధించబడునవి - లెవెల్ 0, లెవెల్ 1, లెవెల్ 2, లెవెల్ 3, లెవెల్ 4.**
**తరగతులు శనివారం మరియు ఆదివారాల లో మాత్రమే జరపబడును.**
**అడ్మిషన్స్ మే మాసం నుండి మరియు తరగతులు సెప్టెంబర్ మాసం లో మొదలవుతాయి.**

## విద్యా ప్రణాళిక ఈ క్రింది పట్టిక లో

| తరగతి | ప్రధాన పాఠ్యప్రణాళిక | పరిచయం |
|---|---|---|
| లెవెల్ - 0 | చదువుట/వ్రాయుట: అచ్చులు<br>మాట్లాడుట/పాడుట: గేయాలు,పిల్లల పాటలు, పొడుపు కథలు, అంకెలు, బొమ్మలను తెలుగులో గుర్తించడం మొ॥నవి | చదువుట/వ్రాయుట: చిన్న చిన్న పదాలు గుర్తించడం, హల్లులు, పద్యాలు |
| లెవెల్ - 1 | చదువుట/వ్రాయుట: అచ్చులు, హల్లులు<br>మాట్లాడుట/పాడుట: చిన్న చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు, వాతావరణ పదాలు, బంధుత్వాలు, శరీర భాగాలు, పద్యాలు , పండుగలు, దేవుళ్ళు, పురాణ కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట:<br>గుణింతాలు<br>మరియు చిన్న చిన్న పదాలు |
| లెవెల్ - 2 | చదువుట/వ్రాయుట: గుణింతాలు, చిన్న పదాలు, రంగులు, అంకెలు, వారాలు, జంతువులు మొ॥నవి<br>మాట్లాడుట/పాడుట: చిన్న కథలు, పద్యాలు, గేయాలు, పొడుపు కథలు మొ॥నవి | చదువుట/వ్రాయుట: ప్రాథమిక వ్యాకరణము , పద్య తాత్పర్యము , దినచర్య, వాక్యాలు మొ॥నవి |
| లెవెల్ - 3 | చదువుట/వ్రాయుట: చిన్న కథలు, ప్రాథమిక వ్యాకరణము, పద్యాలు, గేయాలు, దినచర్య, పదజాలం, సొంత వాక్యాలు, పదాలు, పర్యాయ పదాలు, పద్య తాత్పర్యము మొ॥నవి<br>మాట్లాడుట: పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: కథలు, వ్యతిరేక పదాలు, వ్యాకరణం, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |
| లెవెల్ - 4 | చదువుట/వ్రాయుట: కథలు, వ్యాకరణము, దినచర్య, వ్యాసాలు, పద్యాలు, పాఠ్య సారాంశం మొ॥నవి<br>మాట్లాడుట: వివిధ అంశాలపై మాట్లాడటం, పాఠ్య సారాంశం, దినచర్య మొ॥నవి | చదువుట/వ్రాయుట: దినపత్రికలు, ఇతర పుస్తకాలు, వ్యాసాలు, వ్యాస సారాంశం మొ॥నవి |



# తెలుగు బడి గురువుల నేపథ్యం



సాఫ్ట్‌వేర్ రంగంలో కొంత కాలం పనిచేసి, ప్రస్తుతం గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, మాతృభాషకు ఉన్న ప్రాముఖ్యతను తెలియజెప్పే దిశలో, బోధనపై గల మక్కువతో వేసిన తొలి అడుగు.
"చిట్టి పొట్టి చిన్నారుల చిలక పలుకులకు శ్రీకారం.
అదే మన తెలుగుబడి చిన్నారుల భవితకు ప్రాకారం"

- తమ్మిరాజు ఉదయశ్రీ
B-Tech

---



నేను WATS తెలుగు అధ్యాపకురాలిని. నేను తెలుగు బడి లో నాకు తెలిసింది నలుగురితో పంచుకుందామనే ఉద్దేశంతో చేరాను. ఆ ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నాను ,తెలుసుకున్నాను. మొక్క ఎదగడానికి మంచి సారవంతమైన నేల అవసరం. అది మన సంస్కృతి , భాష అయితే , అది మొక్కలైన మన పిల్లలకి సమకూర్చడం మన కనీస బాధ్యత కదా అనిపించింది. మన చేతిలోని విద్య, మన ముందు తరాలకు పంచుదాం అన్న ప్రయత్నం, తరగతిలో పిల్లలకి పాఠాలు చెబుతూ , మరుగున పడిన నా చిన్ననాటి జ్ఞాపకాలను ఎన్నో తలచుకొని , నా కుటుంబంతో పంచుకున్న సందర్భాలు ఉన్నాయి.

- మంజరి కొట్ర
B-Tech , MBA

---



చిన్నారులకు విద్యను బోధించడం పట్ల మొదటినుండి ఎంతో ఆసక్తి చేత దానినే వృత్తిగా ఎంచుకున్నాను. నా పిల్లలకు తెలుగు నేర్పించాలి అనే తపన తో తెలుగుబడి లో అడుగు పెట్టి , ఆ తరువాత మాతృభాషను ఇక్కడ పిల్లలకు బోధించడం మొదలుపెట్టి , విద్యార్థులకు తెలుగు నేర్పించేందుకు కృషి చేస్తున్నాను.

- మంజులత కంచరాపు
BSC, M.E.D

---



నేను ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాను. తెలుగు బడి తో నా అనుబంధం రెండు సంవత్సరాలు. ప్రతి తెలుగింటి పిల్లలకి ప్రాథమిక తెలుగు నేర్పించాలనేదే నా ధ్యేయం.

- శ్రీధర్ కొర్ల
MS



వృత్తి రీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తెలుగు భాష పట్ల మరియు భారతీయ సంస్కృతి పట్ల ఉన్న అపారమైన ప్రేమ చేత తెలుగు బోధనను నా అభిరుచి గా ఎంచుకున్నాను.

- వెంకటలక్ష్మి నందిపాటి
MCA

---



"దేశ భాషలందు తెలుగు లెస్స" అంటే మన తెలుగు భాషలో మాత్రమే ఏ పదమైనా అచ్చులతో ముగుస్తాయి... అంత కమనీయంగా, ఆహ్లాదంగా ఉంటుంది మన తెలుగు... అంతటి అమృతమైన బాషని ఈ తరం పిల్లలికి అందించాలనే ఉద్దేశ్యంతో నేను తెలుగుబడి ఉపాధ్యాయురాలిగా చేరాను... పిల్లలికి తెలుగు పట్ల ఆసక్తి, ఇంకా ఇంకా నేర్చుకోవాలనే జిజ్ఞాస, ఉత్సుకత కలిగించాలనేదే నా ఆకాంక్ష....

శేష భవానీ, ఈమని
B-Tech

---



వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయినప్పటికీ ప్రవృత్తి రీత్యా కళల పట్ల, అందునా తెలుగు భాష పట్లనూ, ఆ భాషకు మాత్రమే ప్రత్యేకమైన "పద్యములు" పట్లనూ మక్కువ. అందుచేతనే ఇలా తెలుగు బోధిస్తున్నాను.

- సోమరాజు (ఇరువంటి) మాధురీ దేవి
BSC

---



వృత్తి రీత్యా మొదట్లో ఇంజనీరింగ్ కాలేజిలో లెక్చరర్ ఇప్పుడు సాఫ్ట్‌వేర్. గత పద్నాలుగు సంవత్సరాలుగా సియాటెల్ లో వుంటున్నాను. వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగుబడి లో పిల్లలకు గత ఆరు సంవత్సరాలుగా నాకు తెలిసిన తెలుగు బోధిస్తున్నాను. తెలుగు భాష పట్ల మక్కువ అభిమానం ఎక్కువ. తెలుగుతో పాటు అప్పుడప్పుడు గణితం , క్వాంటిటేటివ్ మరియు అనలిటికల్ రీజనింగ్ బోధించటం ఇష్టం. మన ద్వారా తెలుగు నేర్చుకొనే పిల్లలు రేపటి రోజున తెలుగు బోధించే స్థాయికి ఎదిగి తెలుగు భాషను సజీవంగా వుంచుతారని ఆకాంక్ష.

-హరినాథ్ బాబు శాఖమూరి
B-Tech

# ROYAL SPONSORES








# ROYAL SPONSORS






# DIAMOND SPONSOR











# శ్రీ శోభక్రుత్ నామ సంవత్సరానికి (2023-24) ఆహ్వానమ్ పలుకుదాం

ఆచార్య మత్స్యరాజ హరగోపాల్



కాలానికి కొలమానం సంవత్సరం.
కా : అనగా శుభమును
: అందించునది.
తెలుగు సంవత్సరాు అరవై (60)
ప్రభవ : మొదటిది, అక్షయ : చివరిది `
శోభను కలిగించేది రాబోయే శోభక్రుత్ నామ సంవత్సరం.(22మార్చి,2023).

'శుభక్రుత్' అంటే శుభములను కలిగించునది.

మన ఆయుర్దాయము వంద (100) సంవత్సరాలు.
'అందుకే శతమానం భవతి'అంటారు.

సంవత్సరంలో ఋతువు ఆరు (6)
1. వసంతము (Spring), 2 గ్రీష్మము, 3. వర్ష (Rain), 4. శరత్, 5. హేమంతం, 6. శిశిరం

తెలుగుమాసాలు (నెలలు) 12
మొదటిది చైత్రం. పౌర్ణమి (Full Moon), చిత్తా నక్షత్రముతో కూడిన మాసం చైత్రం.
సూర్యుడు మేషరాశిలా ఉంటాడు.

వసంత ఋతువు, చైత్రమాసం (Month) శుక్లపక్షం, పాడ్యమీ తిథిరోజు వచ్చేది ఉగాది.
ఈ సంవత్సరం (2023)లో 2మా ర్చి బుధవారం రోజున 'శోభక్రుత్ ' నామ సంవత్సరం ప్రారంభం అవుతుంది.

ఉ : ఉత్తమమైన
గా(గం) : జ్ఞానం (knowledge)
'ఆది యందు గది, ఉగాది.

సరైన జీవన విధానానికి (Life Style) ఉపకరించే విద్యను నేర్చుకోవడానికి ప్రారంభమైన దినమే ఉగాది.
శాస్త్రప్రకారం చైత్రశుద్ధ తిథి (పాడ్యమి) రోజు ఉగాది ఉత్సవాు (పండుగ) జరుపుకోవాలి.
వసంత ఋతువు ప్రాశస్త్యమైంది.

'ఋతునామ్ కుసుమాకర'` అన్ని ఋతువులో నేను వసంత ఋతువును (శ్రేష్ఠ ఋతువును!) అంటాడు శ్రీకృష్ణభగవానుడు భగవద్గీతలో. పంచ భూతమైన ప్రకృతి వసంత ఋతువులో పుకరిస్తుంది. మోడువారిన చెట్లు చిగురిస్తాయి. కోయిలలు తమ మధురగానాన్ని ,స్వరాన్ని వినిపిస్తాయి. ఆకాశం నిర్మంగా ఉంటుంది.

మన జీవితాలు ప్రకృతిలో ముడివడినటువంటివి.
ఉగాది పచ్చడి సేవనం
మానవ జీవనంలోని సుఖ`సంతోషాలు, దుఃఖాలు, కష్టాలు అన్నీ ఉగాది పచ్చడికి ప్రతీకలు.
పచ్చడిలో
వేపపువ్వు (చేదు), 2. మామిడి (వగరు), 3. కొత్తచింతపండు (పుపు), 4. మిరియాపొడి (కారం), 5. మిరప, 6. సైంధవ వణం (ఉప్పు) ఉండాలి. ఆయుర్వేద రీత్యా వీటికి కఫ, వాత, పిత్త దోషాను తొగించే క్షణమున్నాయి. అందువల్ల మన తొగు ఉగాది రోజు ఉగాది పచ్చడి సేవనం ముఖ్యమైనది.

## శ్రీ శోభకృత్ నామ సంవత్సరానికి (2023-24) ఆహ్వానమ్ పలుకుదాం

మన సనాతన హైందవ ధర్మంలో కాలానికి కొలమానం సంవత్సరం. అయితే మానవ జీవనంపై నవగ్రహా ప్రభావం ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి.


**పంచాంగం**

పంచ ` అయిదు, అంగాలు ` - భాగాలు.

అవి. 1. తిథి, 2. వారము, 3. నక్షత్రము, 4. యోగము, 5. కరణము.

పంచాంగ శ్రవణం ద్వారా 'శుభక్రుత్' నామ సంవత్సరంలో రాబోయే పరిస్థితును, భవిష్యత్‌వాణి ద్వారా తెలుసుకోవచ్చు. ఈ సంవత్సరంలో మనము 'మంచి కార్యాచరణ, నడవడి ద్వారా మన కర్తవ్యాన్ని ధర్మాన్ని నెరవేర్చాలని సనాతన ధర్మప్రబోధం.

ఈనాడు మన హిందూ యువతరం ముఖ్యంగా మన.తెలుగు వారు మన పండుగలకు దూరమయినట్లుగా కనిపిస్తుంది. (మన దేశంలో, విదేశాల్లోనూ) అయితే మూలం (Roots) బలంగా ఉంటేనే చెట్టు బలంగా ఉంటుంది. మన ధర్మంలో ఒక్కో పండుగకు ప్రత్యేకత, విశిష్ఠత ఉంది. విదేశాల్లో ఉంటున్న మనవారికి మన సంస్కృతీ, సాంప్రదాయాలను, కట్టుబాట్లను సనాతన ధర్మ ప్రాశస్త్యాన్ని తద్వారా మన జీవితాల్లో భాగాలైన 'ఉగాది' లాంటి పండుగ విశిష్ఠతను మన యువతకు తెలుపుదాం. తద్వారా 'వసుధైవ కుటుంబకమ్'. 'సర్వేజనాః సుఖినో భవంతు'' అన్న మన సనాతన ధర్మాన్ని ప్రపంచం నలు దిక్కులా చాటుదాం. ఏ దేశమేగినా ఎందు కాలిడిన. ఏ పీఠ మెక్కినా ఎవరెదురైనా * పొగడరా నీ తల్లిభూమి భారతిని ,* నిలపరా నీ జాతి నిండు గౌరవము( రాయప్రోలు సుబ్బారావు),. స్వామి వివేకానంద ఉద్బోధించిన రీతిలో ,ఉత్తిష్ఠ, జాగృత. ప్రాప్యవరాన్నివోధిత(Arise, Awake,Stop not till you reach the goal ) మన తెలుగు వారి నూతన సంవత్సర ఉగాది రోజు మనమందరం మన ధర్మ. దేశ. జాతి గౌరవాన్ని విశ్వంలోనలుమూలల ఇనుమడింప చేద్దామంటూ ప్రతిజ్ఞ గావిద్దాం. ఈ రోజు నూతన తెలుగు సంవత్సరాన్ని ఆహ్వానిద్దాం, పచ్చడిని ఆస్వాదిద్దాం



ఆచార్య మత్స్యరాజ హరగోపాల్
hargopal48@gmail.com












## DIAMOND SPONSOR







# DIAMOND SPONSOR






వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

DIAMOND SPONSOR



# శ్రీ శోభకృత నామ సంవత్సర ఉగాది

శ్రీ శోభకృత నామ సంవత్సరంలో మార్చి 22, 2023న బుధవారం రోజు ఉగాది పండుగను జరుపుకుంటున్నాం. ఉగాది ప్రత్యేకత ఏమిటి, శోభకృత నామ సంవత్సరంలో ఆచరించవలసిన ధర్మములు, మొదలగు అన్ని విషయాలను ప్రముఖ పంచాంగకర్త బ్రహ్మశ్రీ చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ తెలియజేశారు.

ఉగాదిని యుగాది అని కూడా అంటారు. అంటే 'కొత్త యుగం ప్రారంభం' అని దీని అర్థం. హిందూ పంచాంగ ప్రకారం ప్రస్తుతం ఉన్న ఫాల్గుణ మాసం, శుభకృత నామ సంవత్సరం మార్చి 21న ముగుస్తుంది. ఆ తర్వాత మార్చి 22 నుంచి చైత్ర మాసం ప్రారంభం అవుతుంది. చైత్ర మాసం ప్రారంభమయ్యే మొదటి రోజునే ఉగాదిగా జరుపుకుంటాం. ఆరోజు నుంచే 'శోభకృతు నామ సంవత్సరం' ప్రారంభం అవుతుంది. శోభకృత నామ సంవత్సరంలో మార్చి 22న బుధవారం రోజు ఉగాది పండుగను జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పంచాంగకర్త, బ్రహ్మశ్రీ చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ ఉగాది ప్రత్యేకతను తెలియజేశారు. శోభకృతు నామ సంవత్సరంలో చేయవలసిన కార్యములను వివరించారు. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఉగాదిని తెలుగు సంవత్సరాది అని అంటారు. తెలుగువారి మొదటి పండుగ ఉగాది.
ఉ - అంటే నక్షత్రం
గ - అంటే గమనం

నక్షత్ర గమనాన్ని లెక్కించటం ప్రారంభించే రోజును ఉగాదిగా జరుపుకుంటాం.

ఉగాది అనే పదం యుగాది అనే పదం నుండి వచ్చింది. అనగా సంవత్సరంలో మొదటి రోజు. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకోబడుతుంది. నూతన ఉత్సాహాలకు నంది మన తెలుగువారి ఉగాది.

**ఉగాది ప్రత్యేకత ఏమిటి?**
యుగ అంటే నక్షత్ర గమనము. యుగ అంటే జన్మ.యుగ అంటే ఆయుష్మ అని అర్థములు కలవు. నక్షత్ర గమనానికి, నక్షత్ర జననానికి ఆది కాబట్టి (ఆది అనగా ప్రారంభము) ఇది యుగాది అయినది. యుగస్య ఆది అనేది ఉగాది. ప్రపంచ జన్మ ఆయుష్మలకు మొదటి రోజు కనుక ఇది యుగాది అయినది అని ప్రముఖ పంచాంగకర్త బ్రహ్మశ్రీ చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ తెలిపారు.

యుగము అంటే 2 లేదా జంట అని. ఉత్తరాయణము, దక్షిణాయణము కలిపి ఒక యుగము (సంవత్సరము). పురాణాల ప్రకారం సోమకుడు అనే రాక్షసుడు వేదాలను హరించి సముద్ర గర్భంలో దాగియుండగా మత్స్యవతారమైనటువంటి విష్ణువు సోమకుడిని వధించి బ్రహ్మకు వేదాలను తిరిగి అప్పగించి ఈ సృష్టిని బ్రహ్మ తిరిగి ప్రారంభించిన రోజుగా ఉగాదిగా అలా సోమకుని సంహరించి సృష్టి ప్రారంభమైన రోజు చైత్ర మాస శుక్ల పక్ష పాడ్యమి ఉగాది యుగమునకు ఆది ఉగాదిగా మన పురాణములు తెలియచేసాయి. శాలివాహన చక్రవర్తి ఈ రోజే పట్టాభిషిక్తుడైనట్లుగా చరిత్ర తెలియచేస్తుంది. దానికి చిహ్నంగా శాలివాహక శకంగా జరుపుతారని అని చిలకమర్తి ప్రభాకర చక్రవర్తి శర్మ తెలిపారు.

మన దేశంలో వివిధ ప్రాంతాలలో ఈ పండుగను వివిధ పేర్లతో పిలుస్తారు.

ఆంధ్ర, కర్ణాటక - ఉగాది
మహారాష్ట్ర - గుడిపడ్వా
తమిళులు - పుత్తాండు
మళయాళీలు - విషు
పంజాబీలు - వైశాఖి
బెంగాలీలు - పొయ్ లా బైశాఖ్
అస్సాం - బిహు
కేరళా - కొళ్ళ వర్షం





వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

# శ్రీ శోభకృత నామ సంవత్సర ఉగాది

## ఉగాది ప్రత్యేకతలు

1. ఉగాది పచ్చడి
వసంతఋతు ఆగమనం ప్రారంభమైన రోజు. ఈ రోజున షడ్రుచులు కలిపిన పచ్చడి తయారు చేసి తింటారు.

షడ్రుచులు గల ఈ పచ్చడిని తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే రుచులు గల బెల్లం, చింతపండు, ఉప్పు, కారం, వేపపువ్వు, మామిడికాయలు
తగిన మోతాదులో మన రుచికి తగినట్టుగా కలిపి తయారు చేస్తారు.

2. పంచాంగ శ్రవణం
తెలుగువారు ఉగాది నాడు పంచాంగ శ్రవణం జరుపుట ఆచారంగా వస్తుంది. పంచాంగ శ్రవణంలో ఆ సంవత్సరంలో మన స్థితిగతులను ముందే తెలుసుకోవొచ్చు.
మరియు ఆ సంవత్సరంలో మనం తీసుకునే నిర్ణయాలను జాగ్రత్తగా అలోచించి తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. పంచాంగ శ్రవణంలో తిథి, వారం, నక్షత్రం,
యోగం, కారణం అనే ఐదు అంశాల గురించి ప్రస్తావిస్తారు.

3. కవి సమ్మేళనం
సాయంకాలం కవులు ఒక చోట చేరి కవిసమ్మేళనం నిర్వహిస్తారు. ఇందులో కవితలు, పద్యాలు పాడుకోవటం జరుగుతుంది.

ఉగాది పచ్చడి ప్రాముఖ్యత..
ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి, అనుభవానికి ప్రతీక.
బెల్లం - తీపి - ఆనందానికి ప్రతీక
ఉప్పు - జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం
వేప పువ్వు- చేదు- బాధకలిగించే అనుభవాలు
చింతపండు - పులుపు- నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు
మామిడి ముక్కలు- వగరు - కొత్త సవాళ్లు
కారం - సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు



## శోభకృత్ అంటే ఏమిటి? ఈ సంవత్సరము ఏమి చేయాలి?

మనకు కాలగమనములో 60 సంవత్సరాలు తెలుగు సంవత్సరాలుగా ఉన్నాయి. 22 మార్చి 2023 బుధవారం చైత్రమాస శుక్ల పక్ష పాడ్యమి రోజు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది. శోభకృత్ అంటే శోభను కలిగించేది అని అర్థము. అనగా శోభకృత్ సంవత్సరము జీవితాలలో వెలుగును నింపేది అని ఉద్యానవనాలన్నీ పూలశోభతో కళకళలాడుతూ ఉండేటటువంటి సంవత్సరము శ్రీ శోభకృత్ నామ సంవత్సరము. ఉగాది రోజు ఏ వ్యక్తి అయినా సూర్యోదయానికి పూర్వం లేచి ఇంటికి శుభ్రపరచుకొని మామిడి తోరణాలతో, పూలతో ఇంటిని ఇంటి గుమ్మాలను అలంకరించుకోవాలి. ఉగాది రోజు కచ్చితంగా తలస్నానమాచరించాలి. ఉగాదిరోజు కొత్త బట్టలు ధరించాలి. ఉగాది రోజు ఇంటి ఇలవేల్పును లేదా ఇంటిలో పూజించేటటువంటి మీ ఇష్టమైన దైవారాధన చేయాలి. ఉగాది రోజు ఆలయ దర్శనం వంటివి చేయడం చాలా విశేషము. ఉగాది రోజు దైవారాధన పూజలు అయిన తరువాత ఉగాది పచ్చడిని భగవంతునికి నివేదన చేసి ఇంటిల్లపాది స్వీకరించాలి. బంధుమిత్రులకు పంచాలి. ఉగాది రోజు తల్లిదండ్రులు, గురువులు ఆశీస్సులు పొందాలి. ఉగాది రోజు కచ్చితంగా పంచాంగ శ్రవణం చేయాలి అని మన సనాతన ధర్మం తెలియచేస్తుంది. కొత్త పనులు ఆరంభించడం అనగా విద్యార్థులు కొత్త పాఠాలను ప్రారంభించడం, కళాకారులు కొత్త కళను ప్రారంభించడం, గృహస్తులు ఇంటికి అవసరమైన కొత్త వస్తువులను కొనుక్కోవడం ఇవి అన్నీ ఉగాది రోజున చేయడం శుభప్రదం. ఉగాది రోజున పంచాంగ శ్రవణం, రామాయణ, మహాభారతం వంటి పురాణ ఇతిహాసాలు చదవడం, నూతన పనులు ప్రారంభించడం, పెద్దల ఆశీస్సులు పొందడం వంటివి ఆచరించాలి.



# 2023-2024 మేషరాశి వారికి శుభప్రదంగా ఉంటుంది

ఆదాయం: 5 వ్యయం: 5 రాజపూజ్యం: 3 అవమానం : 1

మీరు మేషం 2023 యొక్క ఉగాది అంచనాను పరిశీలిస్తే, బృహస్పతి ఏప్రిల్ 22 న మీ రాశిలోకి ప్రవేశిస్తుంది, కాబట్టి బృహస్పతి ఈ సంవత్సరం మీ రాశిలో ఉంటాడు. రాహువు కూడా మేషరాశిలో ఉన్నాడు. నవంబర్ 29 వరకు రాహువు ప్రభావం ఉంటుంది. నవంబర్ 29 వరకు కేతువు ప్రభావం కూడా ఉంటుంది. ఇప్పుడు శని మేషరాశికి 11వ ఇంట్లో ఉన్నాడు. బృహస్పతి, రాహువు మేషరాశిలో ఉండి గురు చండాల యోగం ఉంది. మేషరాశికి వచ్చే బృహస్పతి మీకు మంచి ఫలితాలను ఇస్తాడు. 2022 కంటే 2023 మీకు మెరుగ్గా ఉంటుంది. 2022లో ఆర్థిక సమస్యలు పరిష్కారమవుతాయి. ఈ సంవత్సరం మీరు బృహస్పతి శక్తి నుండి అదృష్ట మద్దతు పొందుతారు. మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. స్వయం ఉపాధిలో ఉన్న వారికి ఉగాది తర్వాత చాలా మంచి ఫలితాలు ఉంటాయి. మీరు మీ పెట్టుబడి యొక్క లాభాలను పొందుతారు. మీకు రావాల్సిన ధనం అందుతుంది. శని కూడా లాభ స్థానంలో ఉన్నందున ఈ సంవత్సరం మీకు చాలా బాగుంటుంది. ఉద్యోగస్తులకు పదోన్నతులు లభిస్తాయి. పని ఒత్తిడి తగ్గుతుంది. రాహువు ఉండటం వల్ల బృహస్పతి పూర్తి ఫలితాలు ఇవ్వలేకపోయినా శాంతిని పొందుతారు. వివాహం చేసుకోవాలనుకునే వారికి, కోరుకున్న జంటకు శుభవార్తలు అందుతాయి. అక్టోబర్ 29 తర్వాత బృహస్పతి పూర్తి శుభ ఫలితాలను ఇస్తాడు కాబట్టి ఈ కాలంలో మీరు చేపట్టిన పనులు పూర్తిగా నెరవేరుతాయి. ఈ సంవత్సరం గురుడు ధర్మ స్థానమును చూడటం వలన దైవ కార్యాలలో ఇబ్బందులు ఎదురవుతాయి. విద్యార్థులకు కూడా ఈ సంవత్సరం చాలా బాగుంటుంది. మీకు మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. విదేశాలకు వెళ్లాలనుకునే వారికి కూడా ఈ సంవత్సరం చాలా బాగుంటుంది, మీ కోరిక నెరవేరుతుంది. ఓవరాల్ గా ఈ ఏడాది చాలా బాగుంటుంది. ఈ ఉగాది మీకు తీపి ఉత్సాహాన్ని ఇచ్చింది.

---



# 2023-2024 వృషభ రాశి వారికి మిశ్రమంగా ఉంటుంది

ఆదాయం: 14 వ్యయం: 11 రాజపూజ్యం: 6 అవమానం : 1

మీరు 2023 వృషభ రాశిని పరిశీలిస్తే, రాహువు మరియు బృహస్పతి మీ 12వ ఇంట్లో ఉంటారు. శని మీ 10వ ఇంట్లో ఉంటాడు. కేతువు మీ 7వ ఇంట్లో ఉంటాడు. ఈ నాలుగు గ్రహాలు మీ రాశిని ఎలా ప్రభావితం చేస్తాయో మీరు చూస్తే, బృహస్పతి వ్యయ స్థానంలో ఉన్నందున మీరు పెట్టుబడులపై ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. బృహస్పతి మీ నాల్గవ ఇంటిని దృష్టిలో ఉంచుకుని, మీరు ఇల్లు, ఆస్తి, వ్యాపారం, వాహనం కొనుగోలు కోసం ఖర్చు చేస్తారు. అయితే అప్పులు చేయకుండా చేస్తేనే మంచిది. అప్పు చేయాల్సిన పరిస్థితి ఉంటే కాస్త అప్పు చేస్తే చాలు. ఈ సంవత్సరం డబ్బును తెలివిగా ఖర్చు చేయండి. అలాగే బృహస్పతి ఈ కాలంలో మీ 6వ ఇంటిని, రుణ గృహాన్ని పరిశీలిస్తాడు. కానీ చాలా అప్పులు చేయండి. అయితే ఇతరులకు అప్పులు ఇవ్వకండి, బిల్లులు చెల్లించకండి, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టకండి, కొత్త వ్యాపారం ప్రారంభించండి, ఇది నష్టాన్ని కలిగిస్తుంది. బృహస్పతి మరియు రాహువు మీ అష్టమస్థానాన్ని దృష్టిలో ఉంచుకుని, మీరు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవచ్చు. కాబట్టి జాగ్రత్తగా ఉండండి. ఈ సంవత్సరం మీరు ఎక్కువగా తిరుగుతారు కాబట్టి నీరు మరియు ఆహారంపై కూడా శ్రద్ధ వహించండి. మీకు ఇప్పటికే మధుమేహం మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే, మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈ కాలంలో మీ కల నెరవేరవచ్చు. మీరు ఈ సంవత్సరం పనిలో చాలా బిజీగా ఉంటారు. వేరే ఉద్యోగం దొరక్క ఉద్యోగ మార్పిడికి వెళ్లకండి, లేకుంటే ఆర్థికంగా నష్టపోవచ్చు. ప్రతి శనివారం శని ఆలయానికి నల్ల నువ్వులు, ఆవనూనె సమర్పించండి. రోజూ గురు మంత్రం చదవండి..హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మొత్తానికి ఈ ఏడాది అప్పులు చేయకుండా జాగ్రత్తపడండి.



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023



# 2023-2024 మిథున రాశి వారికి శుభప్రదం

ఆదాయం: 2 వ్యయం: 11 రాజపూజ్యం: 2 అవమానం : 4

మీరు 2023 ఉగాది అంచనా ప్రకారం మిథున రాశి, రాహువు మరియు బృహస్పతి మీ 11వ ఇంట్లో ఉంటారు. శని మీ 9వ ఇంట్లోనూ, కేతువు మీ 6వ ఇంట్లోనూ ఉంటారు. బృహస్పతి మరియు రాహువులు మీకు ప్రయోజనకరంగా ఉంటారు. కాబట్టి ఈ సంవత్సరం మీకు చాలా ఫలవంతంగా ఉంటుంది. ఈ కాలంలో సంపద పెరుగుతుంది. ఇది మీ ఉద్యోగం, వ్యాపారంలో లాభాన్ని ఇస్తుంది. అలాగే, మీకు రుణం ఉంటే, ఈ సంవత్సరం మీ రుణ భారం తగ్గుతుంది. విద్యార్థులకు ఈ సంవత్సరం చాలా అనుకూలంగా ఉంటుంది. మీరు ఉన్నత విద్య కోసం ప్రయత్నిస్తున్నారు మరియు మీ కల నెరవేరుతుంది. పెళ్లి ఆలస్యమైతే ఈ ఏడాది కంకణం వరిస్తుంది. సంతానం పొందాలనుకునే దంపతులకు తీపి వార్త వస్తుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. గతేడాదిలా ఈ ఏడాది పని ఒత్తిడి లేదు. మీ పనులన్నీ సజావుగా సాగుతాయి. మీ పని ఫలిస్తుంది. కుటుంబంలో చిన్నచిన్న కలహాలు ఉండవచ్చు. మీ తప్పులు ఎత్తి చూపబడవచ్చు కానీ వాటి గురించి ఆలోచించకపోవడమే మంచిది. మీరు ప్రతిరోజూ హనుమాన్ చాలీసా మంత్రాన్ని పఠించండి మరియు 16 వారాల పాటు శని దేవునికి నల్ల నువ్వులను సమర్పించండి.

---



# 2023-2024 కర్కాటక రాశి వారికి మిశ్రమంగా ఉంటుంది

ఆదాయం: 11 వ్యయం: 8 రాజపూజ్యం: 5 అవమానం : 4

కర్కాటక రాశి యొక్క 2023 ఉగాది అంచనా జరిగితే, రాహువు (నవంబర్ 29 వరకు) మరియు బృహస్పతి మీ 10వ ఇంట్లో ఉంటారు. శని మీ 8వ ఇంట్లోనూ, కేతువు 5వ ఇంట్లోనూ ఉంటారు. ఈ సంవత్సరం కర్కాటక రాశికి మిశ్రమంగా ఉంటుంది. మీరు ఈ సంవత్సరం భర్తీ చేస్తే మంచిది. ఆర్థికంగా ఈ సమయం బాగుంటుంది. అలాగే ఉద్యోగులకు కూడా ఈ కాలం అనుకూలంగా ఉంటుంది. ఈ సంవత్సరం పనిలో చాలా ఒత్తిడి ఉంటుంది. అష్టమ శని కారణంగా కుటుంబ విషయాలలో చాలా బాధలు మరియు బాధలు ఉంటాయి. ఇంట్లో వాతావరణం అంత బాగా లేదు. మీరు చెప్పేదానిపై మీరు జాగ్రత్తగా ఉండాలి, లేకపోతే మీ మాటలు మీకు ఇబ్బంది కలిగించవచ్చు. ఈ సంవత్సరం ఆర్థిక లాభాలు ఉంటాయి, కానీ ఖర్చులు కూడా పెరుగుతాయి. ఈ కాలంలో పెట్టుబడులు నష్టాలను చవిచూడవచ్చు. ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్త వహించండి. కుటుంబంలో ఆరోగ్య సమస్యలు ఉండవచ్చు. మీరు ఆరోగ్య బీమా కలిగి ఉండటం మంచిది. బృహస్పతి 4 వ మరియు 6 వ ఇంటిని చూడటం వలన మీకు ఇల్లు, ఆస్తి కోరిక ఉంటుంది, కానీ మీరు అప్పులు చేయవలసి ఉంటుంది. అయితే అప్పు చేయకుంటే మంచిది. అప్పు చేసి ఇల్లు కట్టుకునే బదులు శని మీనరాశిలోకి వెళ్లే వరకు ఆగడం మంచిది. పిత్రార్జిత ఆస్తిపై వివాదాలు ఉంటే ఈ ఏడాది పరిష్కారం అవుతుంది. ఉద్యోగ స్థలాల్లో ఇతర వ్యక్తుల గురించి మాట్లాడకండి. ప్రతి శనివారం ఆలయానికి ఉద్దులు,నువ్వులు దానం చేయండి. నెలకోసారి వృద్ధాశ్రమానికి వెళ్లి వారికి అన్నదానం చేయండి. , శుక్రవారం నాడు నల్ల నువ్వులను ఒక నల్లటి గుడ్డలో కట్టి 9 రోజులు దేవుని గదిలో ఉంచి శనివారం శని ఆలయానికి సమర్పించండి.దుర్గా కవచ మంత్రాన్ని జపించండి.



# SILVER SPONSORS

Celebrating 82 Years
northwest trophy & awards, inc.

Minuteman Press
13432 NE 177th Place
Woodinville • WA • 98072
425-402-7900






వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

# GOLD SPONSORS

MathPath
A student's path to success!
Contact: 425 534 8383 / info@math-path.com
www.math-path.com



# GOLD SPONSORS











## 2023-2024 సింహరాశి వారికి అదృష్టం

ఆదాయం: 14 వ్యయం: 2 రాజపూజ్యం: 1 అవమానం : 7

సింహరాశికి సంబంధించిన ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 9వ ఇంట్లోనూ, బృహస్పతి 9వ ఇంట్లోనూ ఉంటాడు. శని మీ 7వ ఇంట్లోనూ, కేతువు మీ 4వ ఇంట్లోనూ ఉంటారు. రాహువు మరియు బృహస్పతి లాభ ఇంట్లో ఉంటారు. గత సంవత్సరం మీరు చాలా శ్రమను, ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నారు. కానీ ఈ సంవత్సరం మీకు శని మరియు చాలా మంచి ఫలితాలు ఉంటాయి. భాగస్వామ్య వ్యాపారాలు చేసే వారికి మంచి లాభాలు వస్తాయి. బృహస్పతి అదృష్ట ఇంట్లో కూర్చున్నందున మీరు మంచి లాభాలను పొందుతారు. మీరు ఆర్థిక సమస్యల నుండి విముక్తి పొందుతారు. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. పిత్రార్జిత ఆస్తి సమస్య ఉంటే ఈ సంవత్సరం పరిష్కారమవుతుంది. ఇంట్లో పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఇంట్లో శుభ కార్యాలు జరుగుతాయి. వివాహానికి అనుకూలమైన వారికి వివాహం కూడా వస్తుంది. మీరు గురు శాపం నుండి ఉపశమనం పొందుతారు. పిల్లల గురించి సంతోషకరమైన వార్తలను అందుకుంటారు. ఈ కాలంలో మీరు ప్రత్యేక జ్ఞానాన్ని కూడా పొందుతారు. ఆధ్యాత్మికత పట్ల మక్కువ పెరుగుతుంది. మీరు పనిలో మారతారు. మీరు మరొకరికి సహాయం చేయడానికి వెళ్లి ఇబ్బందుల్లో పడవచ్చు, కాబట్టి మీరు చేయగలిగిన సహాయం చేయండి. విరాళం ఇవ్వకండి లేదా అప్పుగా ఇవ్వకండి. సింహ రాశి విద్యార్థులకు ఈ కాలం చాలా బాగుంటుంది, మీరు చదువుల పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతారు. సింహ రాశికి గురు చండాల యోగం ఉన్నందున నవంబర్ వరకు కొంత ఆటంకాలు ఎదురైనా నవంబర్ తర్వాత పూర్తి ఫలితాలు పొందుతారు. సగంలో నిలిచిన పనులు పూర్తి చేస్తారు. రోజూ హనుమాన్ చాలీసా పఠించండి. ప్రతిరోజూ ఉదయం సూర్య మంత్రాన్ని పఠించండి. శనివారం నాడు నల్ల నువ్వులు మరియు ఉద్దిపప్పు ఆలయంలో సమర్పించండి. మొత్తంమీద, ఈ సంవత్సరం మీకు శుభప్రదమైనది.

## 2023-2024 కన్యరాశి వారికి మిశ్రమ ఫలితాలు

ఆదాయం: 2 వ్యయం: 11 రాజపూజ్యం: 4 అవమానం : 7

కన్యారాశి ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 8వ ఇంట్లో, గురుడు 8వ ఇంట్లో ఉంటారు. శని మీ 6వ ఇంట్లోనూ, కేతువు మీ 3వ ఇంట్లోనూ ఉంటారు. ఈ కాలం మీకు ఫలవంతమైనది. రాహు-గురు అశుభ ఫలితాలు, శని శుభ ఫలితాలు ఇస్తారు. ఈ సంవత్సరం ఉద్యోగ రంగంలో అభివృద్ధి, పనిలో మార్పు కోరుకునే వారికి మంచి అవకాశం లభిస్తుంది. మీ ప్రతిభకు తగిన గౌరవం లభిస్తుంది. పంచమ శని విడుదలైనందున మీకు శాంతి కలుగుతుంది. శని మూడవ ఇంటిని చూస్తున్నాడు మరియు స్నేహితుల నుండి పూర్తి మద్దతు లభిస్తుంది. అష్టమంలో గురు చండాల యోగం ఉండటం వల్ల జీవిత భాగస్వామి గురించి తప్పుడు ఆలోచన రావచ్చు. భాగస్వామ్యంతో వ్యాపారం చేస్తే భాగస్వాములు మోసపోకూడదు. స్వయం ఉపాధి పొందే వ్యక్తి ఎక్కువగా పెట్టుబడి పెట్టకూడదు. అలాగే మీరు ఎవరికీ అప్పు ఇవ్వకుండా ఉంటే మంచిది. డబ్బులు ఇస్తే కచ్చితంగా తిరిగివ్వరు. పెట్టుబడి, ఆన్‌లైన్ వ్యాపారంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. డబ్బు పెట్టుబడి పెడితే మోసపోతారని ఎవరో చెప్పారు. అలాగే, వేరొకరి రుణానికి హామీ ఇవ్వవద్దు. మీ విలువైన వస్తువులు పోకుండా జాగ్రత్తపడండి. మీ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించండి. శనివారం నాడు శని ఆలయానికి ఆవాల నూనె మరియు నువ్వులు సమర్పించండి.





# 2023-2024 తులారాశి వారికి మిశ్రమ ఫలితాలు

ఆదాయం: 14 వ్యయం: 11 రాజపూజ్యం: 7 అవమానం : 7

తులారాశి ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 7వ ఇంట్లో, గురుడు 7వ ఇంట్లో ఉంటారు. శని మీ 5వ ఇంట్లోనూ, కేతువు మీ 2వ ఇంట్లోనూ ఉంటారు. తులారాశి వారికి పంచమి శని మొదలైంది. కానీ బృహస్పతి స్థానం మీ సమస్యను తగ్గిస్తుంది. పంచమి శని లాభాన్ని తెచ్చిపెడుతుంది కానీ త్వరగా ఖర్చు అవుతుంది. మీకు రావాల్సిన ధనం సరైన సమయంలో రాకుండా శని అడ్డుకుంటాడు. మీ ఆదాయంలో హెచ్చుతగ్గులు. రాహు-కేతువుల వల్ల కుటుంబంలో ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉంటాయి. కానీ బృహస్పతి 7 వ ఇంట్లో ఉన్నందున, బృహస్పతి మీకు కష్టాలను అధిగమించడానికి సహాయం చేస్తాడు. మీరు ఆశించిన విధంగా డబ్బు మీకు రానప్పుడు, గురువు మీకు మరొక రూపంలో అనుకూలంగా ఉంటాడు. శని విద్యార్థులను సోమరిగా చేస్తే, బృహస్పతి విద్యార్థులను చదివించేలా చేస్తాడు. శని ఇచ్చిన కష్టాన్ని బృహస్పతి పరిష్కరిస్తాడు. అందువల్ల సమస్య వచ్చినా గురువు సహాయంతో పరిష్కరించుకోవచ్చు. చాలా క్లిష్ట పరిస్థితుల్లో స్నేహితులు, సోదరులకు సహాయం చేయండి. పంచమ శని ప్రారంభమైనందున ఆర్థిక పెట్టుబడులు పెట్టకపోవడమే మంచిది. ఈ సంవత్సరం మీకు ఫలవంతంగా ఉంటుంది. నవంబర్‌లో రాహువు 6వ ఇంట్లోకి ప్రవేశిస్తాడు, అప్పుడు మీ సమస్యలన్నీ తీరుతాయి. ఈ శనివారం నాడు ప్రతి శనివారం ఉద్దిపప్పు, నల్ల నువ్వులు ఇవ్వండి. ప్రతిరోజూ హనుమాన్ చాలీసా మంత్రాన్ని జపించండి. అవసరమైన వారికి కొత్త బూట్లు ఇవ్వండి. ప్రతి నెలా సంకష్ట చతుర్థి జరుపుకోండి.

---



# 2023-2024 వృశ్చికరాశి వారికి మిశ్రమ ఫలితాలు

ఆదాయం: 5 వ్యయం: 5 రాజపూజ్యం: 3 అవమానం : 3

వృశ్చిక రాశివారి ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 6వ ఇంట్లో, గురుగ్రహం 6వ ఇంట్లో ఉంటారు. శని మీ 4వ ఇంట్లోనూ, కేతువు మీ లగ్న గృహంలోనూ ఉంటారు. శని నాల్గవ ఇంట్లో ఉన్నప్పుడు, పని గురించి ఆందోళన ప్రారంభమవుతుంది. పని వద్ద అభద్రత. పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. బృహస్పతి 6వ ఇంట్లో ఉన్నప్పుడు మీరు మీ బడ్జెట్ కంటే ఎక్కువ అప్పు తీసుకుంటారు. అయితే ఎక్కువ అప్పు తీసుకోకుండా ఉండడం మంచిది. ఈ సంవత్సరం మీరు ఇల్లు, వాహనం, బండి కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటారు. ఈ సంవత్సరం బాధ్యతలు పెరుగుతాయి. అధిక పని ఒత్తిడి కారణంగా పనిని వదిలివేయవద్దు, ఇది మనశ్శాంతిని పాడు చేస్తుంది. ఒక చోట పని వదిలేసి మరో చోట పనిచేస్తే అక్కడ కూడా పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నిష్క్రమించడానికి తొందరపడకండి. మీరు స్టాక్‌లలో పెట్టుబడి పెట్టవద్దు. ఈ సంవత్సరం ఎవరికీ అప్పు ఇవ్వకండి. ఆస్తిపై పెట్టుబడి మంచిది. ఈ కాలంలో ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ఆరోగ్యంపై దృష్టి పెట్టండి. శని దోష నివారణకు ప్రతి శనివారం శని దేవాలయాన్ని సందర్శించి నువ్వుల నూనె మరియు నల్ల నువ్వులను దేవుడికి నైవేద్యంగా సమర్పించి అవసరమైన వారికి దానం చేయండి. ప్రతిరోజూ సూర్యునికి నమస్కారం.






వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

# GOLD SPONSORS






# 2023-2024 ధనుస్సు రాశి వారికి శుభ ఫలితాలు

ఆదాయం: 8 వ్యయం: 11 రాజపూజ్యం: 6 అవమానం : 3

ధనుస్సు రాశివారి ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 5వ ఇంట్లో, గురుడు 5వ ఇంట్లో ఉంటారు. శని మీ 3వ ఇంట్లోనూ, కేతువు మీ 12వ ఇంట్లోనూ ఉంటారు. ఈ సంకేతాలన్నీ మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. ప్రత్యేకించి మీరు లైంగిక సంబంధం నుండి విముక్తి పొందినందున, ఈ కాలం అనుకూలంగా ఉంటుంది. ఈ ఏడాది మిగిలిన వాటిపై దృష్టి పెట్టండి. మీరు కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేస్తారు. మీరు ఈ సంవత్సరం చాలా ఆలోచనలను నేర్చుకుంటారు. కుటుంబంలో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి. మీరు మీ తండ్రి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. ఈ ఏడాది ఖర్చు లోటు ఉంటుంది. పంచమలోని బృహస్పతి మీకు మేలు చేస్తాడు. ఆస్తికి సంబంధించి ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించబడుతుంది. శని సడేసతి ఉన్నప్పుడు మీరు అనుభవించిన కష్టాలు తొలగిపోతాయి. బృహస్పతి కారణంగా ఈ సంవత్సరం మీకు చాలా బాగుంటుంది. ఈ సమయం విద్యార్థులకు మంచిది, మీ కోరికలు నెరవేరుతాయి. మీరు విదేశాలలో చదువుకోవాలనుకుంటే లేదా పరిశోధన చేయాలనుకుంటే, మీ కోరిక నెరవేరుతుంది. మీరు కెరీర్‌లో పురోగతిని చూస్తారు. నవంబర్ తర్వాత మీ పని చాలా బాగుంటుంది. నవంబరు వరకు ఆలయానికి ఉద్దీన బేలను దానం చేయండి. మొత్తంమీద మీరు ఈ సంవత్సరం చాలా మంచి ఫలితాలను చూస్తారు.

# 2023-2024 మకరరాశి వారికి మిశ్రమ ఫలితాలు

ఆదాయం: 11 వ్యయం: 5 రాజపూజ్యం: 2 అవమానం : 6

మకరరాశి వారి ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 4వ ఇంట్లో, గురుడు 4వ ఇంట్లో ఉంటారు. శని మీ 2వ ఇంట్లోనూ, కేతువు మీ 11వ ఇంట్లోనూ ఉంటారు. బృహస్పతి చతుర్థి భాగంలో ఉండటం వల్ల గురుబలం లేదు, కానీ గురువు సహాయం ఉంటుంది. ఈ సంవత్సరం మీకు శాంతిని కలిగిస్తుంది. కుటుంబ జీవితంలో అసంతృప్తి తలెత్తవచ్చు. మీరు చెప్పేది జాగ్రత్తగా ఉండండి. మీకు మిగిలి ఉన్న వాటిపై దృష్టి పెట్టండి. ఈ సంవత్సరం డబ్బు మందగించవచ్చు, మీకు పొదుపు ఉంటే ఇబ్బంది లేదు. బృహస్పతి యొక్క శక్తి మీకు కొంత శాంతిని ఇస్తుంది. ఏదైనా ఆస్తి తగాదాలుంటే నవంబర్ తర్వాత సమస్య పరిష్కారమవుతుంది. ఉద్యోగులకు పెద్దగా ఇబ్బందులు ఉండవు, స్వల్ప మార్పులు ఉండవచ్చు. ఆర్థిక పరంగా పెద్దగా పెట్టుబడులు పెట్టకపోవడమే మంచిది. పనిని కొనసాగించండి. ఈ సంవత్సరం ఎక్కువ డబ్బు ఖర్చు చేసి కొత్త వ్యాపారాన్ని ప్రారంభించకండి. మీరు శని మరియు బృహస్పతిని పరిష్కరిస్తారు. ప్రతి శనివారం ఆలయంలో ఉద్దులు, నల్ల నువ్వులు దానం చేయండి. నిరుపేదలకు సహాయం చేయండి.








# 2023-2024 కుంభరాశి వారికి నిరాడంబరమైన ఫలాలు

ఆదాయం: 11 వ్యయం: 5 రాజపూజ్యం: 2 అవమానం : 6

కుంభ రాశికి సంబంధించిన ఉగాది అంచనాను చూస్తే నవంబర్ 29 వరకు రాహువు 3వ ఇంట, గురుడు 3వ ఇంట్లో ఉంటాడు. శని మీ లగ్న గృహంలో మరియు కేతువు మీ 10వ ఇంట్లో ఉంటారు. శని కుంభరాశిలో ఉన్నాడు. సడేసతి 2వ దశలో ఉన్నాడు. శని మంచి మరియు అశుభ ఫలితాలను ఇస్తాడు. బృహస్పతి మేష రాశిలోకి ప్రవేశించినప్పుడు బృహస్పతి 3 వ ఇంట్లో ఉంటాడు మరియు బృహస్పతి యొక్క ప్రయోజనం చాలా తక్కువగా ఉంటుంది. ఈ కాలంలో ఆర్థిక సమస్యలు తలెత్తవచ్చు. ఉపాధి గురించి మాట్లాడుతూ, మీ కష్టానికి తగిన విలువ ఉండకపోవచ్చు. డబ్బు విషయంలో మోసపోకుండా జాగ్రత్త వహించండి. ఎవరికీ హామీ ఇవ్వడానికి వెళ్లవద్దు. అలాగే, పెద్ద ఆర్థిక నిర్ణయాలు తీసుకోకండి. పెద్దగా పెట్టుబడి పెట్టకుండా వెళ్లవద్దు. మూడవ ఇంట్లో ఉండటం వల్ల కొంత మంచి ఫలితాలు ఇవ్వబోతున్నాడు. మీ హృదయం లేదు అని చెబితే, దాని జోలికి వెళ్లకండి. పని విషయంలో ఎవరి సలహాలను సీరియస్‌గా తీసుకోకండి. పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. మీరు పనిలో ఒత్తిడి ఉన్నందున మీరు ఉద్యోగాన్ని మార్చాలనుకుంటే, ఇతర పనిలో కూడా ఎక్కువ పని ఒత్తిడి ఉంటుంది. కాబట్టి శని పరిహారము చేయండి. శని అనుగ్రహం పొందడానికి ప్రతి శనివారం శని ఆలయానికి ఆవాల నూనె మరియు నల్ల నువ్వులను దానం చేయండి. రోజూ హనుమాన్ చాలీసా పఠించండి.

# 2023-2024 మీనరాశి వారికి మిశ్రమ ఫలితాలు

ఆదాయం: 8 వ్యయం:11 రాజపూజ్యం: 1 అవమానం : 2

మీన రాశివారి ఉగాది అంచనాను పరిశీలిస్తే, నవంబర్ 29 వరకు రాహువు 2వ ఇంట్లో, గురుగ్రహం 12వ ఇంట్లో ఉంటారు. శని మీ 12వ ఇంట్లోనూ, కేతువు మీ 9వ ఇంట్లోనూ ఉంటారు. శని 12వ ఇంట్లో ఉన్నందున, మీకు అధిక పని ఒత్తిడి ఉంటుంది మరియు మీ శ్రమ ఫలిస్తుంది. శని కష్టాలు ఇస్తే బృహస్పతి సహాయంతో సమస్యను తగ్గించుకోవచ్చు. మీనరాశి సడేషాతిలో ఉన్నా ధనస్థానంలో బృహస్పతి ఉండటం వల్ల ఏప్రిల్ నుంచి ధన సమస్యలు కొద్దిగా తగ్గుతాయి. కుటుంబంలో మనస్పర్థలు, కలహాలు తగ్గుతాయి. బృహస్పతి మేషరాశికి రాగానే ఇవన్నీ పరిష్కారమవుతాయి. అతను కుటుంబానికి శాంతిని తెస్తాడు. బృహస్పతి 10వ ఇంటిని చూడటం వలన పనిలో సమస్యలు పరిష్కారమవుతాయి. విద్యార్థులకు ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. గురు చండాల యోగం వల్ల అక్టోబరు వరకు కొన్ని సమస్యలు ఎదురైనా అక్టోబర్ తర్వాత సమస్య తీరుతుంది. మీరు చెప్పేదానిపై శ్రద్ధ పెట్టడం మంచిది. శని అనుగ్రహం పొందడానికి ప్రతి శనివారం శని ఆలయానికి ఆవాల నూనె మరియు నల్ల నువ్వులను దానం చేయండి. రోజూ హనుమాన్ చాలీసా పఠించండి. గురువారం ఆలయంలో కందిపప్పును దానం చేయండి.



# నమస్సుమములు

## తెలుగు వాణి సంచిక కొఱకు నే వ్రాసిన పద్యములు:

పద్యము:

ఆటపాటలన్ని యాహ్లాద పరుచును
మనసు సంతసమున మసలునంట
కాని విద్య నెపుడు కాదనక చదివి
నెదగవలయు మీరు! అదియె ముదము

తల్లిదండ్రులన్న త్యాగమూర్తులు యన్ని
వదలి సాకు మిమ్ము! బాధ పెట్టి
మసలుకొనుట గాదు మంచి గుణము గాన
బాలలార వినుఁమ వాణి మాట

చదివినట్టి వాని చక్కగ వ్రాసిన
మెదడునందు నిండి మేలు చేయు!
మరువలేవు యింక! మక్కువ పూనుచు
కలము పట్టి వ్రాసి గెలుపునందు!

ధన్యవాదములతో,
ఇరువంటి (సోమరాజు) మాధురీ దేవి
కలము పేరు: నాగిని
ఊరు: హైదరాబాద్








# జ్ఞానం vs పాండిత్యం

రంగనాథపురంలో పాండురంగ అనే వ్యాపారి ఉండేవాడు. అతను విజయవంతమైన వ్యాపారాన్ని నడుపుతున్నాడు, అయితే అతని ఇద్దరు కుమారులు వ్యాపారంపై ఆసక్తి లేకుండా పెరిగారు. పాండురంగ పెద్ద కుమారుడు శ్రీనాథ్ గొప్ప పండితుడు కావాలని కోరుకునేవాడు .ఒక పఠనం తర్వాత చాలా క్లిష్టమైన గ్రంథాలు మరియు సంపుటాలను కూడా కంఠస్థం చేయగల జ్ఞాపకశక్తిని కలిగి ఉన్నాడు. శ్రీనాథుని తమ్ముడు కమలనాభ కూడా చదువుకోవాలనే కోరికతో ,సంక్లిష్టమైన కవిత్వాన్ని అర్థం చేసుకోవడానికి నిఘంటువును ఉపయోగించి తన జ్ఞాన దాహాన్ని తీర్చుకున్నాడు. ఒకరోజు బృహస్పతి అనే గురువు పాండురంగను సందర్శించి, సమీపంలోని అడవిలో గురుకుల ఆశ్రమాన్ని నడిపాడు. అతను కొన్నిసార్లు తగిన శిష్యులను వెతుకుతూ అడవి వెలుపల ప్రయాణించాడు.పాండురంగుడు తన కుమారుల గురించి గురువుతో చెప్పి, ఒక అభ్యర్థన చేసాడు.  నా ఇద్దరు కుమారులు చదువుకున్నందుకు నేను సంతోషిస్తాను. అయితే నా వ్యాపారానికి వారసుడు కావాలి.దయచేసి వారిలో కనీసం ఒకరినైనా వ్యాపారంలోకి వచ్చేలా ఒప్పించండి. బృహస్పతి మొదట శ్రీనాథ్‌ని పరీక్ష చేసాడు. అతను చదివిన సంపుటాల గురించి అడిగాడు మరియు ఆశ్చర్యపోయాడు, శ్రీనాథ్ తాను చదివిన సంపుటాలలో ఎక్కడి నుండైనా ఖచ్చితంగా పునరావృతం చేయగలడు. అప్పుడు బృహస్పతి కమలనాభను పిలిపించి కొన్ని ప్రశ్నలు అడిగాడు, అతను చదివిన ప్రతి సంపుటం నుండి అతనికి బాగా ప్రావీణ్యం లేదు.అయితే ,అతని ఆసక్తిని రేకెత్తించే భాగాలను మాత్రమే అతను అర్థం చేసుకున్నాడు.బృహస్పతి అతనితో మీరు అనేక గ్రంథాలు చదివారు. సంపుటాలు అయితే మీరు ఏదీ పూర్తిగా నేర్చుకోలేదు కాబట్టి మీ జ్ఞానం సామాన్యమైనది మరియు అసంపూర్తిగా ఉంది . కమలనాభ అప్పుడునేను మొత్తం పుస్తకాలను అర్థం చేసుకోలేను కాబట్టి నేను చాలా కష్టపడి చదివి అర్థం చేసుకుంటాను కాబట్టి నాకు ఆసక్తి ఉన్న భాగాలను మాత్రమే నేను చాలా కష్టపడి చదివాను అనెను .ఇంకేమీ వ్యాఖ్యానించలేదు, ఆపై అతను పాండురంగతో మీ పెద్ద కొడుకు వ్యాపారానికి తగినవాడు అని చెప్పాడు, రెండవవాడు పండితుడు అవుతాడు, నేను వారిద్దరినీ నాతో పాటు నా ఆశ్రమానికి తీసుకువెళతాను మరియు శిక్షణ తర్వాత వారిని తిరిగి పంపుతాను అని పాండురంగకు మీరు వ్యాపారాన్ని సూచించడం ఆశ్చర్యంగా ఉంది. దేన్నైనా సులభంగా కంఠస్థం చేయగల పెద్ద కొడుకు మరోవైపు నా చిన్న కొడుకును పండితుడిని చేయగలనని చెబుతున్నావు, అతని జ్ఞానం అంతంత మాత్రంగానే ఉంది. కానీ, మీరు దీన్ని స్పష్టంగా ఆలోచించినట్లు కనిపించడం లేదు అతను బిగ్గరగా ఆశ్చర్యపోయాడు. బృహస్పతి చిరునవ్వు నవ్వి, ఈ విషయం రేపు ఉదయం మీకు వివరిస్తాను అని బదులిచ్చారు, ఈలోగా నేను మీకు సహాయం చేయాలనుకుంటున్నాను, నాకు కొంత వైద్య పరిజ్ఞానం ఉంది, మీ ఇంట్లో ఎవరైనా వింత వ్యాధితో బాధపడుతుంటే నాకు తెలియజేయండి, దానికి సరైన మందులు రాసిస్తాను, పాండురంగడు సమావేశమయ్యాడు. కుటుంబం మొత్తం  ప్రతి ఒక్కరూ వెంటనే వారి ఆరోగ్య రుగ్మతలను పంచుకున్నారు. వారిలో పాండురంగ తల్లికి పిల్లిని చూసి విచిత్రమైన సమస్య వచ్చి తలనొప్పిగా ఉందని ఆ పిల్లి పోయిన తర్వాత బృహస్పతి తక్షణమే తాటి ఆకుపై ఏదో రాసి పాండురంగకు ఇచ్చాడు. మీ తల్లి సమస్యకు తగిన చికిత్స దీన్ని పూర్తిగా చదవండి మరియు మీరు ఈ రాత్రి ఒంటరిగా ఉన్నప్పుడు దీన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి రేపు మనం కలిసినప్పుడు దాని గురించి చెప్పండి. అప్పటి వరకు ఈ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. తరువాత అతను శ్రీనాథ్ మరియు కమలనాభ ఇద్దరికీ తాళపత్రాలపై వ్రాసిన గ్రంథాల సంపుటిని ఇచ్చి, నా దగ్గర ఉన్న వైద్య గ్రంథాల ప్రతిని మీ అందరికీ ఇస్తున్నాను అని చెప్పాడు, ఈ పాఠాన్ని మీరు ఒక్క రాత్రిలో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. ఆ విధంగా మరుసటి రోజు ఉదయం ఆ రోజు ముగిసింది మరియు కుటుంబం మళ్లీ సమావేశమయ్యింది మరియు పాండురంగ మాట్లాడిన మొదటి వ్యక్తి సార్ నాకు సంస్కృతం చదవడం రాదు. అందుకని బృహస్పతి గారు శ్రీనాథుని చూసి నవ్వి మీరు వ్రాసిన పద్యం ఏదీ అర్థం కాలేదు. అతను గర్వంగా "మీరు నాకు ఇచ్చిన మొత్తం పాఠాన్ని నేను కంఠస్థం చేసాను, ఎక్కడి నుండైనా ఏదైనా పద్యం అడగండి మరియు నేను మీకు చదివిస్తాను!". బృహస్పతి అతనిని క్షుణ్ణంగా పరీక్షించి, మీరు పాఠాన్ని మొత్తం కేవలం ఒక రాత్రిలో గుర్తుంచుకున్నారని ప్రకటించారు, ఇది అంత తేలికైన పని కాదు. మీరు అసాధారణ ప్రతిభావంతులు. అప్పుడు అతను కమలనాభం వైపు తిరిగాడు, అతను వినయంగా నవ్వాడు మరియు భాష చాలా క్లిష్టంగా ఉంది కాబట్టి నేను దానిని అర్థం చేసుకోలేను,.అయినప్పటికీ, నేను నిఘంటువు సహాయంతో మా అమ్మమ్మ రుగ్మత గురించి నాకు సూచన దొరికింది, మా స్వంత పెరటి  నుండి మూలికలతో నయం చేయవచ్చు.బృహస్పతి  అంగీకరిస్తూ తల వూపి, “జ్ఞాపకశక్తి అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. కాబట్టి ,కమలనాభుడు గొప్ప పండిట్ అవుతాడని నమ్ముతున్నాను నా ఆశ్రమంలో శ్రీనాథ్ కి వ్యాపారవేత్తగా శిక్షణ ఇవ్వాలనుకుంటున్నాను. కమలనాభునికి చదువు నేర్పించి గొప్ప పండితుడిగా తీర్చిదిద్దే బాధ్యత కూడా నేను తీసుకుంటాను.” అని అన్నాడు. పాండురంగ సంతృప్తి చెందాడు.



- తనుశ్రీ లతా రామనాథం

# PLATINUM SPONSORS







# PLATINUM SPONSORS






## సిరాశ్రీ సమస్యాపూరణలు:

### పరిచయం:

తెలుగు వారికే సొంతమైన సాహితీ క్రీడ అవధానం. అందులో సమస్యాపూరణం ప్రత్యేకం. అసంబద్ధమైన వాక్యాన్ని ప్రాశ్నికుడు ఇస్తే దానిని అర్థవంతంగా పూరించడం ఒక సాహితీ విన్యాసం. అవధానంలోనే అని కాకుండా పలు సాహిత్య కథల్లో పొడుపు కథలలాగ కొన్ని సమస్యలను మహారాజు గారు ఇవ్వడం, వాటిని కాళిదాసు, తెనాలి రామకృష్ణుడు వంటి వారు పూరించడం కొన్ని చదివాం, కొన్ని చూసాం.

ఆదిత్య 369 లో 'బలరాముడు సీతను చూసి ఫక్కున నవ్వెన్" అనే సమస్యను శ్రీ కృష్ణదేవరాయలు ఇవ్వగానే, దానికి తెనాలి రామకృష్ణుడు చెప్పిన సమాధానం బహుళ ప్రాచుర్యం పొందింది. "బలరాముడు సీతను చూసి నవ్వడమేమిటి"? అదే సమస్య..బలరాముడు అన్న పదానికి ముందు "ధీ" అన్న అక్షరం చేరిస్తే "బుద్ధి బలం గల రాముడు" అని అర్థం మారుతుంది. అలా అర్థాన్ని మార్చి పద్యాన్ని అర్థవంతం చేసాడు ఆ వికటకవి. ఇంతకీ పద్య భావం ఎమిటంటే...దశరథుడు పుత్రకామేష్టి చేసి ముగ్గురు భార్యలచేత పాయసం తినిపించాక వారికి సంతానం కలగడం అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, "పాయసం తాగినంత మాత్రాన పిల్లలు పుట్టేస్తారా?" అని సరదాగా సీత రాముడితో అన్నదట. దానికి రాముడు, "ఆ! పొలం దున్నుతుంటే కూడా పిల్లలు దొరుకుతారులే" అని చమత్కరించి నవ్వాడత. అవును! సీత పొలం దున్నుతుంటే భూమిలో కనపడిందిగా జనకమహారాజుకి!

"లలనలు పాయసమానిన
కలుగుదురే పిల్లలంచు క్ష్మాసుత నవ్వన్
పొలమున దొరికెదరని ధీ
బలరాముడు సీత జూచి ఫక్కున నవ్వెన్"

ఇలాంటి సమస్యలని పూరించడం అనేది భాషతో ఆట, మెదడుకి మేత. భాషని పెంపొందించుకోవడంతో పాటు, అనేకమైన విషయాలు తెలుసుకోవడం, మెదడునకి సానబెట్టడం వంటివి సాధ్యం చేసుకోవచ్చు.

ఇదంతా ఎప్పటిదో వందలేళ్లనాటి పాతచింతకాయ పచ్చడి అనుకుంటే పొరపాటే. ఫేస్బుక్ లో పద్యాల గ్రూపులున్నాయి. అక్కడ ఇలాంటి సమస్యాపూరణలు కొత్తకొత్తవి చాలానే చేస్తున్నారు. అలా అక్కడా ఇక్కడా కనిపించిన కొన్ని సమస్యలని నేను పూరించిన విధానాన్ని ఇక్కడ పంచుకుంటున్నాను. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే. రామనవమి ప్రత్యేకం కనుక రామాయణానికి సంబంధించిన అంశాలే చెప్పుకుందాం.

### సమస్య-1

"రావణుని ముద్దులాడెను రాఘవుండు"

రావణుణ్ణి రాముడు ముద్దుపెట్టుకోవడమేమిటి? అసంబద్ధంగా ఉన్న ఈ సమస్యకి ఒక చిన్న కామాతో పరిష్కారం చెప్పొచ్చు.

తమను ముద్దుసేయమనుచు రాముని గని
రామచిలుకలు కోరంగ లంకలోన
అల్లనా ఘోరమైనట్టి అనిని గూల్చి
రావణుని, ముద్దులాడెను రాఘవుండు

(లంకలో ఉన్న రామచిలుకలు రాముడ్ని చూసి ముద్దు చేయమని అడిగాయి. అప్పుడు రాముడు ఘోరమైన యుద్ధంలో రావణుడిని చంపిన తర్వాత వాటిని ముద్దాడాడు)

ఇక్కడ రావణుని తర్వాత ఒక కామా పెట్టి ఆ పదాన్ని పై లైనుతో లింక్ కలిపేసామన్నమాట.





# శ్రీరామనవమి ప్రత్యేకం

### సమస్య-2

"శ్రీరాముని పెద్దభార్య సీతకు మ్రొక్కెన్"

ఈ సమస్యని పూరించమన్నారు. శ్రీరాముడికి పెద్దభార్య ఏమిటి?

శ్రీ రాధాసఖు పాలన
నా రామనవమి దినమున అష్టసతులలో
ఆరున్నొక్కరు కొలిచిరి
శ్రీరాముని, పెద్దభార్య సీతకు మ్రొక్కెన్

(రాధాసఖుడైన కృష్ణుని పాలనలో రామనవమి జరిగింది. ఆ వేడుకలో కృష్ణుని ఎనిమిదిమంది భార్యల్లో ఏడుగురు రాముడిని కొలిస్తే, పెద్దభార్య రుక్మిణి సీతకు మ్రొక్కింది)

పద్యంలో అక్షరాల్లో కనిపించని భావం మరొకటి ఉంది. శ్రీరాముడిని కొలిచే కృష్ణుని భార్యలు తమ భర్త తమతోనే గడిపేలా చేయమని కోరుకుంటే, క్షమాగుణానికి ప్రతీక అయిన పెద్దభార్య రుక్మిణి మరింత క్షమాగుణాన్ని ఇవ్వమని సీతకి మ్రొక్కింది.

ఇదే సమస్యకి మరొక రకమైన పూరణ కూడా చేయవచ్చు. ఇలా..

శ్రీరాముడు వరియించెను
దారగనా ధర్మమున్ను తలపగ తొలిగా
ఘోరాగ్నిన నిలిచినపుడు
శ్రీరాముని పెద్దభార్య సీతకు మ్రొక్కెన్

(భావం: శ్రీరాముడు ముందుగా వరించింది ధర్మాన్ని. ఆ రకంగా ధర్మం ఆయనకి పెద్దభార్య. సీతాదేవి అగ్నిప్రవేశం చేసినప్పుడు ఆ ధర్మమే ఆమెకు దండం పెట్టింది)

### సమస్య-3

*"ఈతాకుల గుడిసెలోన యినుడుదయించెన్"*

ఈతాకుల గుడిసెలో సూర్యుడు ఉదయించాడు. ఇదీ సమస్య. ఒకరకంగా ఆలోచిస్తే పెద్ద సమస్యలా కూడా ఉండదు ఇది. సాధారణంగా గుడిసెమీద పైకప్పు సరిగా లేకపోతే లోపలికి ఎండ వస్తుంది. అదే నేపథ్యానికి కాస్త ఔచిత్యాన్ని జోడించి సూర్యవంశజుడైన రాముడు పరంగా చెబితే ఇలా ఉంటుంది..

సీతారాముల జూడగ
ఆతురతగ రక్తిమీరనార్ద్రత తోడన్
ప్రాతస్సమయమునందున
యీతాకుల గుడిసెలోన యినుడుదయించెన్

(సీతారాములు పర్ణశాలలో ఉన్నారు. వాళ్లని చూడలనే ఇష్టంతో, ఆత్రుతతో, ఆర్ధతతో తెల్లవారుజామునే సూర్యుడి ప్రత్యక్షమయ్యాడు ఆ పూరి గుడిసెలో)

# శ్రీరామనవమి ప్రత్యేకం

## సమస్య-4

*"టీచరులందరున్ కదలిరే కిష్కింధరాజ్యంబునన్"*

కిష్కిందరాజ్యం అంటే రామాయణంలో వానరులది. అక్కడ టీచరులు కదలడం ఏమిటి? ఇందులో ఛందోనిగూఢత అనే సమస్య కూడా ఉంది పద్య పాదంలో కొన్ని అక్షరాలు మింగేసి ఇచ్చారు. అవి ఎన్నో, ఎక్కడో కనిపెట్టాలి. ఛందస్సు గురించి అవగాహన పెంచుకుంటే ఇదేమీ పెద్ద కష్టం కాదు.
ఈ సమస్యకి ఒక దీర్ఘసమాసం వేసి పూరించే ప్రయత్నం చేసాను.

రణభేరుల్ కపిసీమలోన వినగన్ రామార్థమై మెండుగా
గణనీయుల్, మహనీయ వీరులు, బలుల్, గంభీరయుద్ధార్తులై,
రణిమాదుల్ మరి నేర్వగా కపులు, శౌర్యాధీనతావిస్ఫుర
ద్ఘృణికోటీచరులందరున్ కదలిరే కిష్కింధరాజ్యంబునన్.

తాత్పర్యం: రాముడికోసం రణభేరులు మోగుతున్నాయి. గణనీయులు, మహనీయులు, బలమైనవారు, వీరులు అయిన వానరులు యుద్ధం చేయాలనే కోరికతో ఉన్నారు. అణిమ, గరిమ, లఘిమ వంటి విద్యలు నేర్చుకున్న వానరులు శౌర్యంతో వెలుగుతున్న కిరణాలతో చరిస్తూ కిష్కింధ రాజ్యంలో కదిలారు.

(శౌర్య+ ఆధీనతా+ విస్ఫురత్+ ఘృణికోటీ చరులు= శౌర్యాధీనతతో ప్రకాశిస్తున్న కోటి కిరణాలతో చరించే వారు)

దీనినే ఒకాయన "గిరివాటీచరులు"(కొండల్లో తిరిగేవారు) అని సులభంగా పూరించేసారు. పూర్తి పూరణ గుర్తులేదు.

--
ఇప్పుడు దత్తపదుల విషయానికొద్దాం. అంటే నాలుగు సంబంధం లెని పదాలిచ్చి అర్ధవంతమైన పద్యాలు రాయమనడం.

## దత్తపది:1

విజయశాంతి, భానుప్రియ, రాధ, రమ్యకృష్ణ-
ఈ పదాలతో రామాయణార్థంలో ఒక పద్యం చెప్పలంటే ఇలా చెప్పవచ్చు.

రమ్యకృష్ణవర్ణమువాడు రాముడతడు
వరనృపుండు భానుప్రియవంశజుండు
సాధుభక్తిన జేయనారాధనమ్ము
విజయ, శాంతి, సౌఖ్యమ్ములు వీడవెపుడు

భావం: రమ్యమైన కృష్ణ వర్ణము (నల్లని రంగు) గల రాముడతడు. రాజులలో శ్రేష్టుడు. భాను (సూర్య) వంశంలో ప్రియమైనవాడు. భక్తితో ఆయనను ఆరాధన చేస్తే విజయము, శాంతి, సౌఖ్యము కలుగుతాయి.

## దత్తపది-2:

మాటేరాని-చిన్నదాని-కళ్లుపలికే-ఊసులో

..ఈ పదాలతో రామాయణార్థంలో ఒక శార్దూల పద్యం.

*రామాయణార్థం:*
మాటేరాని విధమ్మునందము గనెన్ మా ఱేడు శ్రీరాముడే,
పోటీలేదను చిన్నదాని నగవుల్ పూబాణముల్ వేసెనే,
పీటన్ గూర్చొని కళ్లు కళ్లు పలికే పెళ్లాడు వైనమ్ములో
కోటల్ దాటెను జానకమ్మ మదియే క్రొంగొత్తదౌ ఊసులో


## దత్తపది-3:

"ధర్మ, భీమ, అర్జున, నకుల, సహదేవ"- ఇవి మహాభారతానికి చెందిన పాత్రల పేర్లు. ఈ పదాలు ఉపయోగిస్తూ శ్రీరాముడిపై పద్యం. ప్రయత్నిస్తే ఇలా తేటగీతి పద్యం తయారయింది.
రామచంద్రుడు ధర్మపరాయణుండు
అభయమొసగి "భీ మా" యను ఘనుండు
అర్జునపతాకమూర్తికి ఆత్మబంధు
గుణ, బల, పరాక్రమ విధాన కులవరుండు
మూర్తి గన శరసహదేవమోహనండు
( భీ మా= భయం వద్దు; అర్జున పతాక మూర్తి= ఆంజనేయుడు; శరసహ దేవ మోహనుండు= బాణాలతో కూడి ఉన్న అందమైన దేవతా స్వరూపం)





# పద వినోదం – 1




## అడ్డం:

1. తెలుగు వారి gudi paadwa
3. 2023 తెలుగు నూతన సంవత్సరం
7. రామాయణంలో వాలి సోదరుడు
9. పద్యం/ పాట
12. ప్రభాస్----- బలి
13. కుదురుతుంది
14. రామాయణం విలన్
15. ఒక చెట్టు
17. షడ్రుచులలో ఒకటి తారుమారు
18. ఒక ధర్మం, ఒక చక్రవర్తి
19. ఇంటి అద్దె, అటు ఇటుగా
21. ఆజ్ఞ
23. సరసానికి వ్యతిరేకం
24. చింత, తడ బడింది
27. లోహం దొరికే చోటు
29. సంపద అటు ఇటుగా
30. పద్యం
31. విశ్రాంతి తడబడింది
33. చేయి
34. బంగారం
35. శివునికి మరోపేరు --- పాణి
37. సరస్వతీ దేవి
40. సాంబ్రాణి పొగ అటు నుండి
41. ఐద ఉపాయాల కథ

## నిలువు:

1. తెల్లవారి
2. రోజు
3. కాంతి/వెలుగు
4. త్యాగరాజు కవిత
5. ఒక ఋతువు, క్రింద నుండి
6. అడవి
7. మారీచుకుని సోదరుడు తడబడ్డాడు
8. నవగ్రహాలలో ఒకటి, క్రింద నుండి
10. తప్పదు
11. రామ జన్మ దినం
12. బలి చక్రవర్తి మనవడు
13. కమల హాసన్ తెలుగు సినిమా
16. అణకువ
17. Dowry పై తెలుగు నాటకం
18. ప్రదేశం
20. ఏనుగు
22. బొట్టు
25. మొగ్గ
26. శంకరాభరణం దర్శకుడు
28. తిరస్కారం
32. మనవి
36. గుంత / బావి
38. శీతము అటు ఇటుగా
39. ఉపాయం

రచన: సుధ చదలవాడ

# ROYAL SPONSORES

## SOMIREDDY LAW GROUP

### OUR SERVICES

**IMMIGRATION**
H-1B, L-1, E-2, E-3, TN PERM, I-140 & AOS Dol & USCIS AUDITS

**LITIGATION**
Breach of Contracts, Non-solicitaton & Non- Compete laws, Payment Collections

**CORPORATE**
Business Incorporation, Employment & Sub-vendor Agreements, Share holder Agreements Mergers & Acquisitions.

**EMPLOYMENT**
Employment Discrimination, Fair Labor Standards, Wage thef Laws, Wrongful Termination.

SANTOSH REDDY SOMIREDDY ATTORNEY AT LAW & FOUNDING PARTNER
ADMITTED TO BAR AT

| | | | |
|---|---|---|---|
| Virginia | New Jersey | New York | Michigan |
| North Carolina | Illinois | Georgia | Pennsylvania |
| Ohio | Arizona | Maryland | Washington |
| Texas | Dist of Columbia | | |

### LOCATIONS

**Virginia Office:**
One Loudoun
20745 Williamsport Place,
Suite 390, Ashburn, Virginia 20147

**New Jersey Office:**
5 Independence Way,
Suite 200, Princeton,
NJ 08540.

**North Carolina Office:**
2530 Meridian Parkway,
Suite 300, Durham, NC 27713.

**Hyderabad Office:**
#301, PSR Prime Tower, Next to DLF Cyber City, Gachibowli,
Hyberbad 500032, INDIA.

www.somireddylaw.com
info@somireddylaw.com





# DIAMOND SPONSOR

## Roopa's

Call us @ 4252870930
Roopa.fashion.studio

# కరో.... నా

అనగా
కోవిడ్ అంటే కో(a) - విడు, గూఢార్థం (company)
కలసి వుండటం విడవండి, దూరం పాటించండి అన్నట్లుగా మన
జీవితాలలో ప్రవేశించి అంతా కకావికలం చేసేసింది. ప్రపంచంలో
అక్కడక్కడా 2019 నుండి కనిపించినా మార్చి 2020 నాటికి
ప్రబలిపోయింది. ఎక్కడ చూసినా కరోనా కరోనా! అన్న మాటే.
అంటే "కరో- నా చేయవద్దు అని చెప్పిందా అనిపిస్తుంది.
ఏమిటి చెయ్యవద్దంది క- కరచాలనం, రో- రోగక్రిముల వ్యాప్తి,
న - నలుగురితో కలిసి మసలటం - కూడదని చెప్పింది.
ఏమిటో ఆ రోజులు తలుచుకుంటే భయం వేస్తుంది.
సంఘజీవనం, సహచర్యం, సహకారం మరచిపోయేట్టు చేసింది.
పిల్లల చదువులు ఎగనామం, పెద్దల కొలువులు దిగనామం అన్నట్లు
గడిపాము. ఎన్నో కుటుంబాలు కళ్ళముందు మాయమైపోయాయి.
ఎంతోమంది జీవనాధారం పోగొట్టుకుని బతుకు భారంగా రోజులు
లెక్కపెట్టుకుంటూ, కడుపు కట్టుకుని బతికారు. జీవితం అంటే
చేతులు కుట్టుకోవడం కడుక్కోవడం మాస్క్ లు వేసుకోవడం,
ఎవరైనా తుమ్మినా, దగ్గినా ఆమడ దూరం పారిపోవడం
కడిగిందే కడగటం తుడిచిందే తుడవటం ముందు జాగ్రత్త
కోసం మందులు మింగడం, ఇల్లు వాటితోనే నింపడం,
ఆరడుగుల దూరం పాటించడం అనేవి జీవిత లక్ష్యాలు
అయిపోయాయి. తరువాత మన అదృష్టం కొద్దీ మంచి
రోజులు వచ్చాయి వస్తున్నాయి. అయితే మరీ శుచీ శుభ్రం
పగలు రాత్రి తారతమ్యాలు లేకుండా
మరచిపోయిన వాళ్ళకు
మసిలేవాళ్ళకు ఇంటా బయటా పైలాపచ్చీసుగా తిరిగే వాళ్ళకు
కొంత హదులు నేర్పించిందనేది వాస్తవం. పైగా ఈ జాగ్రతలతో మనం రాటుదేలిపోయాము.
తరువాత ఎన్ని రకాల వైరస్లు వచ్చినా జయమ్ము నిశ్చయమ్మురా
భయమ్ము లేదురా ! జంకు గొంకు లేక ముందు సాగిపొమ్మురా
అంటూ ముందడుగే తప్ప మరి వెనుకంటే లేదు.
సహనం, సదాచారం, సహకారం - సలక్షణాలుగా
మరోసారి నిరూపింపబడ్డాయి. ఈ రాబోయే శోభకృత్ నామ
సంవత్సరం మరిన్ని శుభాల్ని పంచుతుందని ఆశిద్దాం.



--సుభద్ర అయ్యలసోమయాజుల



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

# ఉగాది

ఉగాది పండుగ వస్తోందంతోనే ఉగాది పచ్చడి తినాలనే
కోరిక, మన భవిష్యత్తు ఎలా ఉండబోతోందో
తెలుసుకోవాలనే ఆరాటం అందరిలోను కనిపిస్తుంది. కొంతమందైతే
ఉగాది వరకూ ఆగలేక ముందే పంచాంగాలు కొనేసుకుంటారు,
లీక్ అయిన పరీక్ష పేపర్లోగా, మామిడి కాయల రుచులు
వేప రెమ్మల వీవెనలు, కొత్త చింతపండు సేకరణ మనకు -
నోరూరింపచేస్తాయి కొత్త ఉత్సాహం కలిగిస్తాయి. ద్వాదశ
రాశుల వారికి వారి జీవితంలో కొత్త మార్పులు వస్తాయని
భావి బంగారుమయంగా ఉంటుందనే ఆశ చిగురిస్తుంది.
ఉగ అంటే నక్షత్రగమనం, జన్మ అయిష్షు అనే
అర్థాలొస్తాయి. అలాగే యుగం అంటే ద్వయం లేదా జంట
అని అర్థం. ఉత్తరాయణ దక్షిణాయణ ద్వయ సంయుతాన్ని
యుగం అంటారు. 2023 వ సంవత్సరం శోభకృత్
నామ
సంవత్సరం. క్రిందటి శుభకృత్ నామ సంవత్సరం లాగానే ఇది
కూడా మనకు సంతోషాన్ని వికాసాన్ని అభయాన్ని ప్రసాదిస్తుంది
అని నమ్మకం. ఈ పండుగను తెలుగు రాష్ట్రాలతో పాటు
కర్నాటకలో ఉగాదిగా, మహారాష్ట్రలో గుడి పడ్వాగా తమిళనాడులో
పుత్తాండు అనీ, మళయాళీలు విషు అనీ సిక్కులు వైశాఖీ గాను
బెంగాలీలు పొయి వైశాఖను జరుపుకుంటారు.
ఈ
రోజున పంచాంగ శ్రవణం తెలుగువారికీ ప్రత్యేకమైన అవదానం
కవిసమ్మేళనం మరింత శోభను చేకూరుస్తాయి. గతం విడిచి
కొత్తగా ప్రారంభించడం ఆచారం. వ్యాపారులు కొత్త వెంచర్లు
ప్రారంభిస్తారు. కుటుంబాలు కొత్త పెట్టుబడులు పెట్టడం
కొత్త వస్తువులు కొనడం చేస్తారు. ప్రకృతి చిగురించే
వసంతకాలాన్ని చెట్లూ చేయలేకాదు పశుపక్ష్యాదులు కూడా
స్వాగతిస్తాయి. తమ తమ నివాసాలను శుభ్రం చేసుకుని
పచ్చని మామిడి తోరణాలు కట్టుకుని ఉగాది పచ్చడి తిని
బంధు మిత్రులతో పిండి వంటలను సహపంక్తి భోజనం ద్వారా.
ఆస్వాదించి కొత్త బట్టలు కట్టుకుని దైవదర్శనం చేసుకుని
పంచాంగ శ్రవణం చేసి ఆనందంగా గడివి ఈ పండుగంటే
ఎవరికైనా ఇష్టమే కదా !
నవశకానికి ఇవే మా స్వాగతాంజలి -



--సుభద్ర అయ్యలసోమయాజుల

# బాల్యగ్రహణం

వంట అయింది. భోజనానికి లేవండి అంటూ, కొంగు తుడుచుకుంటూ హాల్లోకి వచ్చిన మీనాక్షమ్మకు నవ్వొచ్చింది. అమెరికా నుండి, కాన్పూర్ నుండి వచ్చిన మనవల వాలకం చూస్తుంటే నవ్వుతో పాటు ఆశ్చర్యం, తరువాత ఆలోచన కలిగాయి. ఒకడు మొబైల్ ఫోన్ పట్టుకుని సోఫాలో బోర్లా పడుకుని మధ్య మధ్యలో సోఫాను గుద్దుతూ షిట్ షిట్ అంటూ విసుకుంటున్నాడు. ఒకడు తన  మొబైల్ పై వేళ్లను యంత్రం కన్నా వేగంగా కదిలిస్తూ, కళ్ళజోడు ముక్కు కొస వరకు వచ్చిందన్న ధ్యాసైనా లేకుండా మధ్య మధ్యలో కనుబొమలు చిట్లిస్తూ, ముక్కు ఎగబీలు స్తున్నాడు. మరొకడు అక్కడ కనిపించని ఎవరిదో పేరు మాటిమాటికి బిగ్గరగా పలుకుతూ ఆవేశ పడిపోతున్నాడు. ఇదంతా చూశాక వీరు అందరూ కలసి మెలసి ఆడుకుంటుంటే చూడాలనే తన కోరిక ఉత్తదే అని నిర్ధారించుకుంది. ఇంకోసారి గట్టిగా భోజనానికి రమ్మని పిలుస్తే తప్ప వాళ్ళు ఎవరూ తలెత్తలేదు. నాన్నమ్మని చూసి, ఆవిడ ముఖంలో కనిపిస్తున్న పలుభావాలకు బెదిరి అందరూ  భోజనానికి లేచారు. చేతిలో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను పక్కన పెట్టి రమ్మని చెప్పిన నాన్నమ్మ మాటలకు అయిష్టంగా ఫీల్ అవుతూనే, మొదటి రోజునే మొరాయించడం ఎందుకని అవన్నీ వదిలేసి వచ్చారు.

కంచాలు పెట్టే బాధ్యత ఒకరికి, మంచినీళ్లు పెట్టే బాధ్యత ఇంకొకరికి అప్పగించి, వడ్డన ప్రారంభించింది. ఇవేంటి అని ఆశ్చర్యంగా అడిగాడు పెద్ద మనవడు కార్తీక్. ముద్దపప్పు, ముక్కల పులుసు, వంకాయ కూర, కొబ్బరి పచ్చడి, పులిహోర అని చెప్పగానే ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. మేము ఇన్ని తినం. ఏదో ఒక ఐటెంతో లంచ్ ఫినిష్ చేస్తాము , అని కళ్ళు తిప్పుతూ చెప్పింది మనవరాలు మీనా. దానిది తన పేరే. అందుకే అదంటే ఇష్టం.

ఒకటే ఐటమ్ తింటే మన శరీరానికి కావలసిన పోషకాలు ఎలా వస్తాయి ? పప్పుతో ప్రొటీన్స్, కాయగూరలతో విటమిన్స్, అన్నంతో కార్బోహైడ్రేట్స్, నూనెతో మాంసకృత్తులు వంటివి వస్తాయి. అని చెప్పగానే అవన్నీ మేము టాబ్లెట్స్ రూపంలో మింగేస్తాముగా, అన్న చిన్న మనవడి మాటలకు పక పకా నవ్వింది. మీకు మన భోజనం రుచి తెలియదు. అందుకనే అలా అంటున్నారు, అని ఒక్కో ఐటమ్ గురించి వివరించి చెప్తూ , ఎలా కలుపుకోవాలో, ఎలా తినాలో చెప్పింది. అవి ఆస్వాదించిన పిల్లలు తాము ఇన్నాళ్లు ఎంత మిస్ అయ్యామో తెలుసుకున్నారు. ఈసారి నుండి కనీసం రాత్రిపూట అయినా ఇలాంటి వంటలే తినాలని నిర్ణయించుకున్నారు. వాళ్ల మాటలు విన్న కోడళ్ళ గుండెల్లో రాళ్లు పడ్డాయి. అది చూసిన మీనాక్షి వారితో  భయపడకండి. రుచిగా, సూక్ష్మంగా ఎలా వండాలో నేను నేర్పుతాను అని భరోసా ఇచ్చింది.

అది సరే. చక్కగా మీరు ఏదో అందరూ కలిసిమెలసి ఆడుకునే ఆటలు ఆడుకోకుండా ఆ ఫోన్ తో ఏమి ఆడతారు? అని అడిగింది. అదా! అవి వీడియో గేమ్ నానమ్మా! అవి ఒక్కరం ఆడొచ్చు వేరే ఊరిలో ఉండే వారితో కూడా ఆడొచ్చు, అన్నాడు కార్తీక్.  "అదేంటి? ఆట అంటే మనకు వ్యాయామం కలిగించి బలాన్ని పెంచాలి. అంతేగాని పడుకుని ఆడేది ఏం ఆట? వృధా కాకపోతే." అన్న నానమ్మ మాటలకు పిల్లలు ఇక్కడ ఏ కాలమైనా బయటకు వెళ్లి ఆడుకుంటారు . మాకు అలా కాదు. మంచు , చలి ఎక్కువ. బయటికి వెళ్లలేము.  మాకు ఇదే దిక్కు, " అంటున్న కిరణ్ వంక జాలిగా చూసింది. ఒక్కసారిగా తన చిన్నతనంలో ఆడుకున్న ఆటలన్నీ కళ్ళ ముందు మెదిలి, వెక్కిరిస్తున్నట్టు అనిపించింది. పాపం ఈ పిల్లల బాల్యం అంతా మంచు లోనే ఆవిరి అయిపోతోందని వాపోయింది. అపరాధ భావనతో చూస్తున్న కోడలను దగ్గరకు తీసుకుంటూ సరేలే రేపటి నుంచి మిమ్మల్ని నేనాడిస్తాను అంటూ ఉత్సాహపరిచింది. "పదండర్రా! మనం కూడా నాలుగు ముద్దలు తిని పెరడు శుభ్రం చేసుకుందాం.  రేపటి నుంచి ఆటలన్నీ ఆడి పిల్లల్లో మమేకమైపోవాలి కదా! అంటూ వంటింటి వైపు నడిచింది. మసక బారిన వారి బాల్యంలో సూర్యోదయం కోసం పిల్లలు కూడా ఆశగా పెరటి వైపు నడిచారు.



రచన

--సుభద్ర అయ్యలసోమయాజుల



# చిత్రలేఖనం



-- తనుశ్రీలతా రామనాధం



-- వైష్ణవి

## పదవినోదం – 1 జవాబులు

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 ఉ | గా | 2 ది | | 3 శో | భ | 4 కృ | తు | | 5 ష్మం | | 6 కా |
| ద | | నం | | భ | | తి | | 7 సు | గ్రీ | 8 వు | డు |
| 9 యం | గే | | 10 త | | 11 శ్రీ | | 12 బా | హు | | హు | |
| | | 13 సా | ధ్యం | | 14 రా | వ | ణు | డు | | 15 రా | 16 వి |
| 17 వ | రు | గ | | 18 సు | మ | | 19 డు | బా | 20 గ | | న |
| ర | | ర | | 21 ఆ | న | 22 తి | | | జం | | యం |
| 23 వి | ర | సం | | | 24 వ | ల | 25 క | రం | | 26 కే | |
| క్ర | | 27 గ | 28 ని | | 29 మి | క | లి | | 30 క | వి | త |
| యం | | 31 మం | రా | 32 వి | | | 33 క | రం | | శ్వ | |
| | | | 34 క | న | కం | | | | 35 పి | నా | క |
| 36 కూ | | 37 బా | ర | తి | | 38 లి | | 39 యం | | ధ్ | |
| 40 పం | ధా | | ణ | | 41 పం | చ | తం | త్రం | | | |

# SILVER SPONSORS















వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

SILVER SPONSORS












# యశస్వి-కళాతపస్వి

తెలుగువారి తొలిపండుగ ఉగాది శుభాకాంక్షలతో శోభకృతు నామ సంవత్సరం సందర్భంగా భారతీయ సాంప్రదాయాలకు కళలకు అత్యంత వైభవాన్ని, గౌరవాన్ని సంపాదించిపెట్టి దృశ్యకావ్యాలుగా శోభలద్దిన దార్శనికుని గురించి తెలుసుకుందాం ఆదారిలో పయనిద్దాం

"అమ్మమనసు"ఉప్పొంగేలా

అందరి మన్ననలు పొందుతూ సినిమా మాధ్యమం ద్వారా

దుస్సంప్రదాయాలకు తెలుగువారి "అల్లుడుపట్టినభరతం"వేనోళ్ళ కీర్తించబడినది."అతడు""అల్లరిరాముడు"తో నటించిన "ఆంధ్రుడు".

"ఆడవారిమాటలకు అర్థాలే వేరులే"అంటూ వారి అంతరంగాన్ని అద్భుతంగా ఆవిష్కరించారు.

"ఆత్మగౌరవం"తో తానుజీవించి అందరికీ ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి.

లలితకళలను,ఉత్తమనాగరికతను దీపింపజేసిన "ఆపద్బాంధువుడు."

"ఉండమ్మాబొట్టుపెడతా"అంటూ భారతీయుల కట్టు,బొట్టు,కట్టుబాట్లు చాటి మనసాకట్టుకున్నారు ఇంతకీఎవరీయన?

"ఓసీతకథ"లో భారతనారి

వ్యక్తిత్వానికి బంగరు భాష్యం చెప్పారు వారి నేతృత్వంలో తెలుగుదనానికి "కలసొచ్చిన అదృష్టం"కలకాలం కమనీయం.

"కాలాంతకులు" సైతం వారిప్రతిభకు నివ్వెరపోయారు

ఆమహనీయుడెవరో తెలుసుకోవాలని ఉందికదూ!

కాసేపు ఆగండి మరి.

" కాలంమారింది"అంటూ

మారినకాలంతోబాటు మన నాగరికతను రక్షించుకుంటూ ముమ్ముందుకు సాగమన్నారు

"కలిసుందాం రా"అంటూ

"కుచ్చికుచ్చికూనమ్మ"కు

ఆత్మీయతను పంచారు ఆయనెవరో తెలిసింది కదా!

చెల్లెలి కాపురం నిలబెట్టారు.

సంతోషంగా "చిన్ననాటిస్నేహితులు",చిలిపిఅల్లర్లు గుర్తుకు తెచ్చారు.

"చిన్నబ్బాయి"గా సత్తాచాటారు ".

"జననీ జన్మభూమి"ద్వారా దేశగౌరవాన్ని ఇనుమడింపచేసారు.

"జీవిత నౌక"లో "జీవన జ్యోతిని" వెలిగించిన "జీనియస్ గా"ఆయన ప్రపంచానికి తెలుసు.





"ఠాగూర్ ద్వారా అవినీతిని అక్రమాలను ప్రశ్నించారు.అంతానికి పరిష్కారంచూపారు.

"ద్రోహి"కి "నేరము-శిక్ష"

ఔచిత్యాన్ని చాటారు."నిండుహృదయాలు"

ఏకం అయ్యేలా చేసారు.

"నరసింహనాయుడు"గా "నీస్నేహం"కోసం పరితపించారు.

ఇప్పటికే ఆధీర దర్శకుడెవరో

తెలిసింది కదూ!

"ప్రేమబంధం"తో, "ప్రైవేటుమాష్టారు"గా "మాంగల్యానికి మరోముడి"వేసారు.

దర్శకునిగా వారు నూటికి నూరుపాళ్ళూ"మిష్టర్ పర్ ఫెక్ట్".

తెలుగు చలనచిత్రరంగానికి"వజ్రం".

"శంకరాభరణం"గా

ప్రకాశించి"శృతిలయల"సామ్రాజ్యాధినేతగా"శుభలేఖలు" వ్రాయించారు. ప్రతిరోజూ "శుభోదయం"గా మలచుకుని "శుభసంకల్పం"తో సాగమన్నారు.

"శారద" అనుగ్రహానికి రాజు.

"శుభప్రదంగా" "సిరిసిరిమువ్వ"ల సవ్వడిని వినిపించారు. "సీతామహాలక్ష్మి"

ఉత్తమ వ్యక్తిత్వానికి అద్దం పట్టారు. "సప్తపది"తో దాంపత్యానికి,అనురాగ బంధానికి అర్థంచెప్పారు.ఆయన ఎవరోతెలిసిందా?

వారే తెలుగు సినిమాకు

"స్వాతికిరణం","స్వాతిముత్యం".

మనమంతా గర్వపడే విధంగా

తెలుగుతల్లి పాదాలచెంత విరిసిన"స్వర్ణకమలం".అందరిహృదయాలలో"సిరివెన్నెల"కురిపించిన మంచిమనీషి .

"సాగరసంగమ"సారథి.

"స్వయంకృషి" తో ఎదిగిన తెలుగు తేజం.

ప్రపంచగమనంలో జనం

"సూత్రధారులు"గా చేయవలసినది చేయాలని సందేశంఇచ్చారు.

"స్వరాభిషేకం"తో "సంతోషం"కలిగించారు .

ఆయన. తెలుగు సినిమా సీమకు "సీమసింహం"

నిష్ఠాగరిష్ఠుడైన "స్టాలిన్".

ఆయనే కళాతపస్వి, కార్యశీలి,ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సినిమాకు గౌరవ నికేతనాన్ని ఎగుర వేసిన చిత్రకళా దక్షుడు

శ్రీ "కాశీనాధుని విశ్వనాథ్"గారు.

రఘుపతివెంకయ్య, పద్మశ్రీ,దాదాసాహెబ్ ఫాల్కే,

జీవిత సాఫల్య పురస్కారాల గ్రహీత.ఆచంద్రతారార్కం చిరస్మరణీయుడు,మార్గదర్శి.

తెలుగు జగత్తు లో తేనెలు గ్రోలాలనీ శోభకృతు నామ సంవత్సరం విశ్వనాథ వారి యశస్సు లా శోభాయమానంగా అందరికీ మరింతమేలు కలిగించాలనీ కోరుకుంటూ



ధన్యవాదాలతో , శుభాకాంక్ష లతో

**శేషగిరిరావ్ నిడసనమెట్ల,**

విశ్రాంత రాజప్రధానోపాధ్యాయ.

# జీవితాదర్శం

అతని చెమట చుక్క
రాలిన ప్రతీచోటా
ఒక మొక్క మొలుస్తూ వచ్చింది
నిండు నీడ ఆవరించుకుని
సేదదీరుస్తా రమ్మని పిలుస్తోంది

అతని అడుగు మాత్రం
ఎక్కడా ఆగకుండా
అవిశ్రాంతంగా
ప్రయాణిస్తూనే ఉంది

ఇప్పుడక్కడ
అతని చుట్టూ
ఒక వనం వెలిసింది

వనాన్ని పొడిగిస్తూ
అతని ప్రయాణం మాత్రం
నిరాఘాటంగా
కొనసాగుతూనే ఉంది

దారిపొడవూ అతను
ఏ నీడనూ ఆశ్రయించలేదు
ఏ చోటా విశ్రమించనూలేదు
అయినా
అతనిని ఏ వేసవీ అంటలేదు
అకుంఠిత దీక్షకే భంగమూ కలగలేదు



పైగా

అతను పెంచిన
పచ్చదనం ఇప్పుడు
అదనపు ప్రాణవాయువునిస్తోంది

అతని చేత మరిన్ని మొక్కలు ఊపిరిపోసుకునేందుకు ఊతంగా



-రామజోగయ్యశాస్త్రి





CHANDRABOSE
LYRICIST

నేను నా పాట

భాషంటే మన గతపు గుండె ఘోష
భాషంటే మన వర్తమాన శ్వాస
భాషంటే మన భవితపైన ఆశ..

ఆదికవి నన్నయ్య అక్షరాల్లోన తెలుగు
పోతన్న భక్తిలోన వెలిగింది మన తెలుగు
త్యాగయ్య గొంతులో నాదమైంది తెలుగు
అన్నమయ్య పన్నెత్తై పెంచింది తెలుగు

పలుకు పలుకున వెన్న పొట్లికి పోతన్న
పదము పదమున పసిడి పూలు మన పోతన్న
మల్లె మొల్లల మాటలల్లికే పెద్దన్న
తెలుగు వెలుగుకి శ్రీనాథుడున్న దన్న
విశ్వనాథుడే నిలిచె తెలుగు శిఖరాగ్రాన
విశ్వసత్యాలెన్నో వివరించె వేమన్న
అవనిపై అభ్యుదయ మాటల అడుగులు వేస్తూ
నడిపెను అందరిని నడిపెను గురజాడ

Plot no .1 Anjali Gardens, Puppalaguda (V), Rajendra Nagar (M), Ranga reddy (D) - 089
E-mail : chandrabose10@yahoo.co.in

CHANDRABOSE
LYRICIST

అంగనలు సృష్టికే ఆరాధ్యులు
అంగట్లేసిన ఫలం పేరు వలువు

కవితా యానం కన్నడికీ పోరాట పురుషునికీ
పెండ్లి చేసిన పురోహితుడు మన శ్రీశ్రీ
పండు చేలల్లో పద సంగీతం సాగింది
సుజ్ఞాన పీఠికలు సినారె రాజ్యం
భావ కవితల మేస్త్రీ మన కృష్ణశాస్త్రి
జన తెనుగుల బాధ తీరు మల్లాది
పల్లె భాషను అడుగు మల్లెపూల ఋతువు
గ్రాంథిక మనసుకు గొడుగు పట్టెను గిడుగు
అలంకార సాహిత్య కావ్య ఉదాత్త
తెలుగు తల్లికైన భూషణ శిఖరాగ్రాన
అద్భుతం కలిపిన అందాలు
ఆ కవన వనాల సింగిడి
సల్లంగ సాహిత్య మక్తాల

Plot no .1 Anjali Gardens, Puppalaguda (V), Rajendra Nagar (M), Ranga reddy (D) - 089
E-mail : chandrabose10@yahoo.co.in



వాషింగ్టన్ తెలుగు సమితి వారి తెలుగువాణి సంచిక 2023

CHANDRABOSE
LYRICIST

ఆ పాట తెలియని గూటేది నోటేది
మన బద్దెన భావ కవిత జాలడి
పాటల చెట్టుకు పసిడి ఫలమయ్యాయి
మనసుల ఊరిని తోట్లు మన సానపట్టి ఊరేగు
తెలంగాణా వెలిగే శరత్తు మన దాశరథి
సరస్వతుల సంస్కారం మధురాలంకారం
కాలమును కదిలించిన కలమే కాళోజీ
గాయాల గుండెకై చెప్పెను ఈ గద్దరు
వేకువ గొంతుల వాగ్గేయ వేదం
కన్నీళ్ల అగ్నిశిల సింహాసనం
ప్రజలకై కోటి పోరాటం సురవరం
పాటల ధరణి వెంకన్న గోరటి.
అభ్యుదయం కవుల కళావంతం నా అభ్యుదయ భూమి.
ఆధునిక భూమి.

నా ఊరు నడిచిన కవి పంటలు
నా సంప్రదాయాలు కొలిచెను కవులు
నా పాట నాకే స్వరం సింహస్వరం
అంత ఆనందం ఆనందం

Plot no .1 Anjali Gardens, Puppalaguda (V), Rajendra Nagar (M), Ranga reddy (D) - 089
E-mail : chandrabose10@yahoo.co.in

అంతటి కలిగిన నా అదృష్టం ఈ నా అదృష్టం



--చంద్రబోస్


వాషింగ్టన్ తెలుగు సమితి
Washington Telugu Samithi
శ్రీరామనవమి
శుభాకాంక్షలు
JAYAPAL REDDY DODDA
PRESIDENT
SUNITHA KOTHAPALLI
VICE PRESIDENT
RAJESH GUDAVALLI
GENERAL SECRETARY
MADHU REDDI
TREASURER
PRAKASH KONDURU
CULTURAL SECRETARY
RAM THAMMINENI
LITERARY SECRETARY
MURALI TUMULA
COMMUNICATION DIRECTOR
board@watsweb.org
www.watsweb.org
/WateluguSamithi




వాషింగ్టన్ తెలుగు సమితి
Washington Telugu Samithi
తెలుగు బడి
దేశభాషలందు తెలుగు లెస్స
రిజిస్ట్రేషన్స్ కొరకు
https://tinyurl.com/2p9fzaz5
లేదా
SCAN HERE
QR CODE
సమాచారం కొరకు
Telugubadi@watsweb.org
Literary@watsweb.org
Board@watsweb.org


Swagath
INDIAN GROCERIES
BELLEVUE
REDMOND
14504 NE 20th ST
(425) 214-5800
18001 NE 76th ST
(425) 202-7990
ORDER ONLINE
www.swagathstores.com


Swagath
VEGETARIAN RESTAURANT
BELLEVUE
14504 NE 20th St,
(425) 214-5800
ORDER ONLINE
www.swagathrestaurant.com


aha
FOOD TRUCK
18001 NE 76th ST
(425) 202-7990


DHARATI
WHOLE FOODS
WHOLESALE | DISTRIBUTION | PRIVATE LABEL | LOGISTICS
WHOLESALE PRICES
FREE AND FAST DELIVERY
SUPPLY TO RETAIL STORES AND RESTAURANTS
WHOLESALE BUSINESS
QUALITY | PRICE | SERVICE
Customer Support:
sales@dharatiwholefoods.com


NAMASTHE
INDIAN RESTAURANT
NAMASTHE
INDIAN RESTAURANT
DINE-IN | TAKE AWAY | PARTY HALL
ORDER NOW
WWW.NAMASTHE.US
BELLEVUE
15920 NE 8th ST Bellevue,WA - 98008
PHONE : (425)-333-3336
BOTHELL
22910 Bothell Everett Hwy, Bothell, WA 98021
PHONE : (425)-333-3334
Delivery Partners
UBER EATS
GRUBHUB


www.mcrealtor.com
Find Your Awesome
Dream Home
Specialty Real Estate Services
✓ Residential
✓ Commercial
✓ Rentals
✓ Lands
✓ Business
✓ Airbnb
We provide customer-centric real estate investment services with exclusive discounts for every purchase with our agency. Get the best prices and expertise from us, and make your dream investments come true for your family.
Key to Real Estate Investments
Manoj Chinthireddy
KELLY RIGHT
real estate.
425-666-8998
team@mcrealtor.com
MC GROUP OF COMPANIES